

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 23, మార్చి 2025 | 16 పేజీలు


## పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

16లో..




# నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు..



ప్రముఖ కంపెనీ పేర్లతో విక్రయాలు..

గడువు ముగిసిన పురుగుల మందులు ...

అమాయక రైతులు టార్గెట్...

భారీగా పట్టుబడ్డ నకిలీ పురుగు మందులు..

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: అమాయక వ్యవసాయ దారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తున్న ముఠాలోని ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేయగా ఒక పరారీలో వుండగా, మరోకరు ప్రస్తుతం జైలులో వున్నారు. నిందితుల నుండి పోలీసులు వీరి నుండి సుమారు 78 లక్షల 63 వేల రూపాయల విలువ గల గడువు తీరున మరియు నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల తయారీ మిషనరీ, ప్రింటింగ్ సామగ్రి, రెండు కార్లు, ఆరు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

2 లో..



2 లో..

# ఉగాది నుండి.. సామాన్యులకు వరంగా సన్న బియ్యం..

పేదల కడుపు నింపనున్న సన్నబియ్యం పథకం

ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు సన్నబియ్యం

సన్న బియ్యంకోసం ఎదురుచూస్తున్న రేషన్‌కార్డుదారులు

సన్నబియ్యం పంపిణీపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నెల్లికుదురు,మార్చి 22, ప్రభాతవార్త :

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో బాగంగా కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కక్కటిగా హామీలను అమలు పరుస్తున్న నేపద్యంలో రాష్ట్రంలోని పేదలందరికి రేషన్‌కార్డులపై ఉచితంగా సన్న బియ్యం అందించాలని నేటి ప్రభుత్వం భావిస్తుంది. రేషన్‌కార్డులోని ఒకొక్క సభ్యునికి ఇప్పటికి వరకు 6కిలోల చొప్పున దొడ్డు బియ్యం అందించేది,కానీ వచ్చే తెలుగు సంవత్సరం మొదటి పండుగ ఉగాదిని పురష్కరించుకుని అనగా ఏప్రిల్ ..25లో సన్నబియ్యంనే రేషన్‌షాపుల ద్వార ఇచ్చేందుకు ముమ్మర ఏర్పాట్లను చేస్తుంది. సన్నబియ్యం అంటే ఇప్పటికి వరకు దొడ్డుబియ్యాన్ని మిల్లులో పోసి బాగ సన్నగా చేసి వచ్చే బియ్యమే సన్నబియ్యం అనే అనుమానాలు ప్రజల్లో ఉండేవి,ఓ రకంగా చెప్పాలంటే ఈలాంటి బియ్యం ఆరోగ్యానికి హానికరం కూడ...

# నిరుపేదలకు మెరుగైన ప్రభుత్వ వైద్యం అందేనా ?



2 లో..

నిలిచిన వంద పడకల ఆస్పత్రి నిర్మాణం

సరైన సౌకర్యాలు లేని సివిల్ ఆస్పత్రి

ప్రభాతవార్త పరకాల : పరకాల ప్రాంత ప్రజల చిరకాల వాంఛ వంద పడకల దవాఖాన ముప్పై పడకల ఆస్పత్రిని ప్రజలకు అన్ని రకాల ..




# నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు..

మొదటిపేజీ తరువాయి

పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు.ఇరుకుల్ల వేద ప్రకాశ్ (53), మట్టెవాడ,వరంగల్. మహ్మద్ సిద్దిక్ ఆలీ (46),లక్ష్మీ పురం, వరంగల్. నూక రాజేష్ ఆలియాస్ రాజు (40),సుల్తాన్‌బాద్,పెద్దపల్లి జిల్లా. యల్లం సదాశివుడు(57), కరీంనగర్. యం.డి రఫీక్(50), గొవిందరావుపేట, ములుగు జిల్లా. ఆళ్లచేరువు శేఖర్ (37),మడుగు,ప్రకాశం జిల్లా.ఆ.ప్ర. పొదిళ్ళ సాంబయ్య (55), దుగ్గొండి,వరంగల్ జిల్లా. విష్ణు వర్ధన్ (ప్రస్తుతం పరారీలో వున్నాడు). ముద్దగుల ఆదిత్య (32),హైదరాబాద్, ప్రస్తుతం ౹జైలులో వున్నాడు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ..పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు,వ్యవసాయ అధికారులు సంయుక్తంగా కలిసి మట్టెవాడ బోడ్రాయి ప్రాంతంలోని ప్రధాన నిందితుడు ఇరుకుళ్ళ వేదప్రకాశ్ ఇంటిపై దాడి చేసి మరో ముగ్గురు నిందితులు సిద్దిక్,రాజేష్,సదాశివుడులను పోలీసులు అదుపులోకి తీసుకోని ఇంటి నుండి పెద్ద మొత్తం నకిలీ మరియు గడువు తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకొని నిందితులను మట్టెవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం పోలీసులు నిందితులను విచారించగా. ప్రధాన నిందితుడైన ఇరుకుళ్ల వేదప్రకాశ్ సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో నిందితుడు స్థానికంగా వుండే పురుగు మందుల వ్యాపారస్తుల నుండి పెద్ద మొత్తంలో కాలం తీరిన పురుగు మందులను కోనుగొలు చేయడంతో పాటు స్థానిక పురుగు మందుల కంపెనీ ప్రతినిధి అయిన మరో నిందితుడు సిద్దిక్ వద్ద కొనుగొలు చేసేవాడు. ఈ విధంగా కొనుగోలు చేసిన గడుగు తీరిన పురుగు మందులతో పాటు, మరో ఇద్దరు నిందితులైన ఆళ్ళ చెరువు శేఖర్, విష్ణు వర్ధన్, ప్రస్తుతం ౹జైలు లో వున్న ఆదిత్య ల నుండి ప్రముఖ పురుగు కంపెనీలైన దనూక, టాటా,రైల్స్, బెయర్,అడ్మాతో పాటు మరికొన్ని కంపెనీ పేర్లతో తయారు చేసిన నకిలీ పురుగు మందులను కొనుగోలు చేసేవాడు. ఈ విధంగా సేకరించిన గడువు తీరిన పరుగు మందులతో పాటు, నకిలీ పురుగు మందులను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని మిగితా నిందితులకు విక్రయించాడు. ఈ నకిలీ పురుగుల మందులను కొనుగొలు చేసిన నిందితులు వీటిని స్థానికంగా వున్న వ్యవసాయదారులకు విక్రయిస్తూ మోసగించే వారు. పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడితో పాటు సదాశివుడు, రాజు, ఆదిత్యలు గతంలోను పలు కేసుల్లో నిందితులుగా వున్నారు.

ప్రధాన నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఆళ్ళచెరువు శేఖర్, విష్ణు వర్ధన్‌ల గౌడోల్లపై టాస్క్ ఫోర్స్, మట్టెవాడ పోలీసులు దాడులు పెద్ద మొత్తం నకిలీ పురుగు మందులు, వీటి తయారికి వినియోగించే యంత్ర సామగ్రి, లేబుళ్ళు, కల్తీ విత్తనాలు, రెండు కార్లు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ కల్తీ వ్యవహారాంలో నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, వరంగల్ ఏసిపిలు మధుసూదన్, నందిరామ్ నాయక్, ఇన్స్పెక్టర్లు ఎస్. రాజు, గోపి, ఎస్.ఐలు వంశీకృష్ణ, నవీన్, ఆర్.ఎస్.ఐ భాను ప్రకాశ్ , ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్స్ సురేష్, సురేందర్, సాంబరాజు, శ్రీనివాస్, సతీష్ కుమార్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.





# ఉగాది నుండి.. సామాన్యులకు వరంగా సన్న బియ్యం..

మొదటిపేజీ తరువాయి

ఈలాంటి అపొహాలు తుడిచిపెట్టె విధంగా రేషన్‌కార్డుల వినియోదారులు బిపిఎల్ కుటుంబాలకు సన్నబియ్యం అందించడం కోసం ప్రభుత్వం సన్నదాన్యం పండించే రైతన్నలకు క్వింటాకొక్కంటికి రూ.5వందలు బొనస్ ఇస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలోని రైతులు ఎక్కువగా సన్నొడ్లను పండించారు,ఈ క్రమంలో సన్నదాన్యంను ప్రభుత్వమే మద్దతు ధరతోపాటు బొనస్‌తో కలిపి కొనుగోలు చేసింది.వాస్తవంగా సంక్రాంతి నుండే ప్రభుత్వం నన్నబియ్యం పంపిణీ చేస్తామని చెప్పినప్పటికి అప్పుడే కొనుగోలు చేసిన వడ్లను మిల్లులో పట్టించి పంపిణీ చేస్తే బియ్యం సరిగ్గా రావని,వచ్చినా బియ్యం బాగుండవి బావించిన క్రమంలో అట్టి బియ్యాన్ని 2,3నెలలు నిల్వచేయడం(మాగపెట్టడం) వలన రాబోవు ఉగాది నుండి సన్నబియ్యం పంపిణీ చేసి బిపిఎల్ కుటుంబాల్లో అనందం చూడటమే లక్ష్యంతో ముందుకు పొతున్నట్లు పలువురు తెలుపుతున్నారు.ఏది ఏమైనా సన్నబియ్యం పంపిణీ చేయడమనేది ఓ శుభపరిణామం.

### వినియోగదారులు ఎదురుచూస్తున్నారు :

ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఎన్నికల్లో సన్నబియ్యం హామీ ఇచ్చిందని అ బియ్యం ఎప్పటినుండి ఇస్తుందోనని రేషన్ వినియోగదారులు వేయ్యి కండ్లతో ఎదురుచూస్తున్నారు. ఉగాది నుండి సన్నబియ్యం ప్రభుత్వం ఇవ్వబోతుందని అని తెలిసికానుండి వినియోగదారులు ఎంతో అనందిస్తున్నారు. పేదప్రజలు కడుపునిండి అన్నం పెట్టెందుకు ప్రభుత్వ తీసుకున్న సన్నబియ్యం పంపిణీతో పేదల ఆకలితీరడంతోపాటు పేదల ఆకలితీర్చుతున్న ప్రభుత్వంనకు అండగా నిలపడటానికి బిపిఎల్ కుటుంబాలైన పేద ప్రజల అశీస్సులు,మద్దతు ఉంటాయని బహిరంగగానే వాపోతున్నారు.

### మద్య దళారులకు, రిసైక్లింగ్‌కు స్వస్థి :

ప్రభుత్వం రేషన్‌కార్డులపై ఇప్పటివరకు ఇస్తున్న దొడ్డుబియ్యంను తినెందుకు ఆసక్తి చూపని మద్య తరగతి వర్గాల వారినుండి దళారులు ఆ బియ్యాన్ని కొనుగోలు చేసిన అదే బియ్యంను కిలోకు రూ.10నుండి 20 వరకు రైస్ మిల్లులకు చేరువేసెవారని,ఈ బియ్యం తిరిగి రిసైక్లింగ్ చేసి సంబందిత మిల్లులు ప్రభుత్వానికి ఇచ్చే వారని ఆరోపనలు వచ్చేవి.కానీ నేడు ప్రభుత్వం ఎంచుకున్న సన్న బియ్యం పంపిణీతో వినియోగదారులు సన్న బియ్యాన్ని వినియోగించుకుంటే బియ్యం మద్య దళారులకు, రిసైక్లింగ్‌కు స్వస్థి జరినట్లు అవుతుందని ప్రజల నుండి అభిప్రాయం వ్యక్తమౌతుంది.

### బిపిఎల్ కుటుంబాలకు సన్నబియ్యం ఎంతో మేలు : సిపిఎం మండల కార్యదర్శి



ఇసంపెల్లి సైదులు

నేటికి సమాజంలో కాయకష్టం చేసి శ్రమించే చాల మంది బిపిఎల్ కుటుంబాలు సన్నబియ్యం కొనలేక ప్రభుత్వం అందించే నెలనెల రేషన్ బియ్యం కోపం ఎదిరి చూసే వారున్నారని,కానీ నేడు ప్రభుత్వం అందించే సన్నబియ్యం పంపిణీతో దారిద్ర రేఖకు దిగువనున్న ప్రతి రేషన్ వినియోగదారుని సన్నబియ్యంతో భోజనం చేసె కల నెరవేరుతుంది.

### ఎప్రిల్ నెల నుండి సన్నబియ్యం పంపిణీకి అన్ని ఏర్పాటు చేస్తున్నాం : జిల్లా సివిల్‌సప్లై అధికారి ప్రేమ్ కుమార్



ప్రభుత్వం ఉత్తర్వ్యాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో ఎప్రిల్ నెల నుండి సన్న బియ్యం పంపిణీకి అన్ని ఏర్పాటు చేస్తున్నాం, జిల్లాలోని 453 రేషన్‌షాపుల్లో 16794 ఎఫ్‌ఎస్సీ, 224216 ఎఫ్‌ఎస్సీ,02 ఎఎపి కార్డులకు గాను మొత్తం 703530 యూనిట్లకు ప్రతి నెలనెల 451.624 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఈ క్రమంలో ఈ ఏప్రిల్ నెల మొత్తం సన్న బియ్యంను రేషన్‌షాపుల ద్వార ఉగాధి పర్వదినం రోజున లాంఛనంగా ప్రభుత్వం ప్రారంభించగానే జిల్లా రేషన్ వినియోగదారులకు పంపిణీ జరుగనున్నది. పంపిణీ విషయమై జిల్లాలోని సంబందిత రేషన్‌డీలర్ల సంఘాల ప్రతినిధులతో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సక్రమంగా ఏలాంటి అవినీతికి తావు లేకుండా పసామాన్యులకు వరంగా సన్న బియ్యంకోసం ఎదురుచూస్తున్న రేషన్‌కార్డుదారులుంపిణీ చేసె విదంగా సూచనలు చేశాం.

## నిరుపేదలకు మెరుగైన

# ప్రభుత్వ వైద్యం అందేనా ?



మొదటిపేజీ తరువాయి

వ్యాధులకు చికిత్స అందించాలనే లక్ష్యంతో పరకాలలో వంద పడకల ఆస్పత్రిగా నిర్మించనున్నట్లు ప్రకటించింది అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం. ఆ పార్టీ రెండవ పర్యాయంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి పూనుకుంది. అందుకు సంబంధించి 2022 ఏప్రిల్ 5న శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టింది.పునాదుల స్థాయి నుంచి సుమారు పిల్లర్ల దాకా నిర్మాణం జరిగింది. అయితే బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి కావాల్సిన ఆస్పత్రి పనులు నిలిచిపోయాయి.అందుకు కారణంగా నిధులు విధులు విడుదల కాకపోవడమేనని సదరు కాంట్రాక్టర్ నిర్మాణం పనులు నిలిపివేశారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ కూసింది. అప్పటి నుంచి నిధుల వల్ల పనులు నిలిచిపోయాయని అంటున్నారు. కాగా నిరుపేదలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలనే పాలకుల సంకల్పం మూడేళ్ళ కాలంగా కొన..... సాగుతూనే ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న సివిల్ ఆస్పత్రిలో సరైన సౌకర్యాలు లేక రోగులు అవస్థలు పడుతున్నారు. ఎక్స్ రే లాంటి వాటి కోసం బయట వారిని ఆశ్రయించాల్సి వస్తోందని బాధితులు చెబుతున్నారు. పడకలు సరిపోనూ లేకపోవడంతో ఆస్పత్రిలో చేర్పించుకోవాల్సిన బాధితులను బెడ్ లు ఖాళీ లేవని మరోసారి రండి అని పంపించి వేస్తున్నారని చెబుతున్నారు. ఒకప్పుడు వరంగల్ జిల్లాలోని పరకాల సివిల్ ఆస్పత్రి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన బాధితులకు కొండంత అండగా ఉండేది. అలాంటి ఆస్పత్రి నిరక్ష్యంల్ల వైద్యంతో అధః పాతాళంలో నిర్వహించబడుతోంది. అలాంటి తరుణంలో వంద పడకల ఆస్పత్రిగా రూపాంతరంలో రూ.36 కోట్లతో నిర్మాణ పనులను ప్రారంభించింది. అది ఆరంభ శూర్వత్వంగా నిలిచిపోకుండా బీఆర్‌ఎస్ స్థానంలో వచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వివిధ పార్టీల నాయకులు, ప్రజలు కోరుతున్నారు. మెరుగైన వైద్యం అందించే దిశలో వంద పడకల ఆస్పత్రిని పూర్తి చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది. లేకుంటే పరకాలలో వంద పడకల ఆస్పత్రికి బొందేనా? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బదిరుల పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**పర్వతగిరి, మార్చి 22, ప్రభాతవార్త**




తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో వరంగల్ అర్బన్‌లో నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వర బదిరుల పాఠశాలలో 2025-26వ సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరించిన్లు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు జె.లక్ష్మినర్సమ్మ ప్రకటణ ద్వారా తెలిపారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ నెల 25 నుండి మే 25 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రవేశం పొందిన వారికి 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉచితంగా బోధన, హాస్టల్ వసతి ఉంటుందని తెలిపారు. వికలాంగుల సదరం సర్టిఫికెట్, యూడిఐడి కార్డు, పుట్టినతేది సర్టిఫికేట్, కులం, ఆదాయం, సర్టిఫికేట్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, 4 ఫాస్ ఫోటోలు మా బదిరులు పాఠశాల గత 38 సంవత్సరాల నుండి దాదాపు 200 మంది విద్యార్థిని విద్యార్థులకు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యాబోధన, వసతిగృహం కల్పిస్తున్నామని, ఈ పాఠశాలలో పదవ తరగతి విద్యాబోధన వసతి గృహం కల్పిస్తున్నామని, మా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వంద శాతం రిజల్ట్స్‌తో ప్రతి సంవత్సరం ఉత్తీర్ణత సాధించడం జరుగుతుందని తెలిపారు. మిగతా వివరాలకు శ్రీవెంకటేశ్వర బధిరుల పాఠశాల, మయూరి గార్డెన్స్‌లైన్ ప్రగతినగర్ కాలనీ, ఫేస్-2 పోస్ట్ ఎన్ఐటి, జిల్లా హన్మకొండ సెల్:9440739423, 8801117608, 8008136309 ను సంప్రదించాలన్నారు.

# వేసవిలో నీటి సరఫరా పై ప్రభుత్వం బల్దియా ప్రత్యేక శ్రద్ధ

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**ఫిల్టర్ బెడ్ల పరిధిలో గల డివిజన్లలో నీటి సరఫరా పంపిణీ పై సుడిగాలి పర్యటనలు**

**పోచమ్మ మైదాన్ జంక్షన్ ప్రాంతం లో పరిశుభ్రత కు చర్యలు చేపట్టండి**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వేసవి లో నీటి సరఫరా పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. నీటి సరఫరా పంపిణీ తీరు పై క్షేత్ర స్థాయి లో శనివారం దేశాయి పేట ఫిల్టర్ బెడ్ తో పాటు పుప్పాలాగుట్ట, చార్ బౌలి వాటర్ ట్యాంక్ లను సందర్శించి వాటి పరిధిలో గల డివిజన్లలో నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని సమర్ధవంతంగా వినియోగించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసవిలో నీటి ఎద్దడి లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని ఇందులో భాగంగా నగరం వ్యాప్తంగా 66 డివిజన్ లలో ప్రత్యేకంగా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. దేశాయిపేట ప్రతాప రుద్ర ఫిల్టర్ బెడ్ ఆకస్మికంగా సందర్శించిన మేయర్, 13,18,19,20,21,22,23,36 డివిజన్లలో నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకుని నీటి నాణ్యతను పరిశీలించారు. దేశాయి పేట ఫిల్టర్ బెడ్ పరిధి లో 57 లీకేజీ లు గుర్తించి, 39 అరికట్టడం జరిగిందని, మిగతావి కూడా త్వరలోనే అరికట్టడం జరుగుతుందని, 3 ప్రాంతాల్లో నీరు కలుషితం అవుతున్నట్లు గుర్తించి, 2 ప్రాంతాల్లో అరికట్టమని మరో ప్రాంతం లో అరికట్టనున్నామని అధికారులు తెలిపారు. అనంతరం పోచమ్మ మైదాన్ జంక్షన్ లో బల్దియా నిర్వహిస్తున్న ఈసేవా కేంద్రం లో ఆకస్మికంగా తనిఖీ చేసి పన్ను వసూళ్ల తీరు తో పాటు ఎల్ ఆర్ ఎస్ చెల్లింపుల తీరు ను ఆపరేటర్ అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించారు. మీ సేవ మొదటి అంతస్తును శుభ్రం చేయించి అందులో డివిజన్ లకు చెందిన శానిటరీ ఇన్స్పెక్టర్లు అర్బన్ మలేరియా సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆఫీసు ఏర్పాటు చేయాలని పబ్లిక్ టాయిలెట్ ప్రాంతాన్ని శుభ్రం చేయించి పూల కుండీలు ఏర్పాటు చేసి ఆ ప్రాంతం లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ టాయిలెట్ కు పెయింటింగ్ వేయించాలని దాని మీద స్వచ్ఛ సర్వేక్షన్ కు చెందిన కొత్త ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి కోరిక మేరకు, మేయర్ పుప్పాల గుట్ట వాటర్ ట్యాంక్ ను సందర్శించి ఇట్టి పరిధి లోని 34,35 డివిజన్లలో నీటి సరఫరా తీరును అడిగి తెలుసుకోగా, ఆదర్శ కాలనీ లోని 1 2 3 గల్లీలలోని చివరి ప్రాంతాలకు నీరు సరిగా అందడం లేదని తెలుసుకుని, నీటిని అందించడానికి ప్రత్యేకంగా బోరు వేసి మోటర్ ద్వారా నీటిని అందిస్తామని తెలిపారు. చార్ బౌలీ వాటర్ ట్యాంక్ ను సందర్శించి ట్యాంక్ పరిధి లో గల 24,25,26,27,34,35 డివిజన్లలో నీటి సరఫరా జరిగే తీరును అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉదయం 4:30 నుండే నీటి సరఫరా చేస్తున్నామని తెలుపగా మేయర్ అధికారులను అభినందించారు. చార్ బౌలి ట్యాంక్ ఆవరణ లో గల ప్రాంతాన్ని 23 రోజుల్లో శుభ్రం చేయడం తో పాటు వాటర్ ట్యాంక్ కు పెయింటింగ్ వేయించాలని టాయిలెట్ లు శుభ్రం గా ఉండేలా చర్యలు చేపట్టాలని ఎలక్ట్రికల్ సంబంద మెటీరియల్ ను ముందు రూము లోకి తరలించాలని నర్సరీ ఏర్పాటు పైపులు అమర్చిన ప్రాంతం లో షెడ్డు వేసి డి ఆర్ సి సి అందులో నిర్వహించేలా చూడాలని మీ సేవా కేంద్రం వైపు నుండి డైరెక్ట్ గా డి ఆర్ సి సి కి చేరుకునేలా కాంపౌండ్ వాల్ నిర్మించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వ రాజు కుమార స్వామి ఈ ఈ శ్రీనివాస్ డి ఈ లు రంగారావు కృష్ణ మూర్తి ఏ ఈ లు విజయ లక్ష్మి హబీబ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను పాల్గొన్నారు.



## దాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయొద్దు**

**కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలన్నీ కల్పించాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 22 ప్రభాతవార్త :*

జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లకు 206 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి 202425 ఎండాకాలం ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో శనివారం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఖరీఫ్‌లో జిల్లాలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం రబీకి సంబంధిం 2 లక్షల 14 వేల 513 మెట్రిక్ టన్నుల సన్నరకం, 44 వేల 912 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం.. మొత్తం 2 లక్షల 59 వేల 425 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్ యంగా పెట్టుకున్నామని తెలిపారు. రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉండాలని, కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఏప్రిల్ మొదటి రెండవ నుంచి వరి కోతలు ప్రారంభమవుతాయని, కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పొరుగు రాష్ట్రాల నుంచి సన్న రకం వడ్లు రాకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వేయింగ్, తేమ యంత్రాల పనితీరును చెక్ చేసి సర్టిఫై చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 3 ఫేస్ విద్యుత్ ఉండాలని అన్నారు. అవసరమైన గన్ని సంచులు, అకాల వర్షాల నుంచి పంటను కాపాడేందుకు వీలుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్రాల వద్ద అవసరమైన మేరకు హమాలీలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో కౌసల్య దేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణం పట్ల ప్రజల్లో మరింత అవగాహన రావాలి... కలెక్టర్ ప్రావీణ్య..

*ప్రభాతవార్త సుబేదారి :*

పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రజల్లో మరింత అవగాహన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం సాయంత్రం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ కళా ప్రాంగణం లో డబ్ల్యూడబ్ల్యూఎఫ్, ప్రజ్వల్ సంస్థల ఆధ్వర్యంలో ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం 2008 నుంచిప్రపంచవ్యాప్తంగా ఎర్త్ అవర్ కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లాలో అనేక పర్యావరణహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అవసరమైన మేరకే విద్యుత్ లైట్లు,ఇతరత్రా అవసరాలకు విద్యుత్తు ను వినియోగించుకోవాలని, అనవసరమైన విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకున్నట్లయితే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని అన్నారు. సోలార్ పవర్ వినియోగం, పునరు పునరుజ్జీవ వనరుల వినియోగంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిర్దేశిత లక్ష్ ్యం మేరకు మొక్కల పెంపకానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీలలో తడి, పొడి చెత్తను వేరు చేయడంపై ప్రజల్లో అవగాహన రావాలి. తడి పొడి చెత్త వేరు చేయడం ద్వారా పునర్వినియోగం, రీసైకిల్ చేయవచ్చునని అన్నారు. దీని గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల కాకుండా స్టీల్ వాటర్ బాటిళ్లను వినియోగించడం వల్ల ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకొని తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకునేలా ప్రజల్లో చైతన్యం వచ్చినట్లయితే భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పంటల సాగులో రసాయనిక ఎరువులు కాకుండా పర్యావరణహితమైన వర్మి కంపోస్టు ఎరువులను వినియోగించేలా రైతులను ప్రోత్సహించిన ఉమ్మడి జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ చేతులుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ ఫరిదా మాట్లాడుతూ భూతాపం నుండి ధరిత్రిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్, మారి, ప్రజ్వల్, తదితర సంస్థల ప్రతినిధులు వంశీకృష్ణ, వరంగల్ డీసీవో సంజీవరెడ్డి, ఇతర అధికారులు, పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాద వ్యక్తి మృతి

*భీమదేవరపల్లి మార్చి 22 ప్రభాతవార్త:*



ముస్తఫా పూర్ గ్రామంలో రోడ్డు ప్రమాద తీవ్ర గాయాల వ్యక్తి మృతి చెందాడు. స్థానిక ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజునముస్తఫాపూర్ గ్రామానికి చెందిన గబ్బెటా లింగయ్య (60) వ్యవసాయ పనులు ముగించుకుని సాయంత్రం కొత్తకొండ నుండిఇంటికి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన బోల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి టీ. ఎస్ 02ఎఫ్4983 నంబర్ గల ద్విచక్ర వాహనం వాహనంతో అజాగ్రత్తగా అతివేగంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కి తరలించగా శనివారం ఉదయం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు

### గుడుంబా స్థావరాలపై దాడులు

**-78లీటర్ల సారాయి, 50కిలోల బెల్లం, 30కిలోల పటిక సీజ్**

**-300లీటర్ల బెల్లంపానకం ధ్వంసం, 12మందిపై కేసు నమోదు**

**-ఎక్సైజ్ సిఐ చిరంజీవి**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి22,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ ఎక్సైజ్ సిఐ జి.చిరంజీవి ఆధ్వర్యంలో డిటిఎఫ్ టీంతో సంయుక్తంగా శనివారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు.



వారు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కురవి మండలం చెర్ల, బయ్యారం మండలం చుంచుబండ తండా, గార్లలోని బాలాజితండా, మహబూబాబాద్‌లోని కమ్మలబండ తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 12మందిపై కుసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో 78లీటర్ల సారాయి, 50కిలోల బెల్లం, 30కిలోల పటికను సీజ్ చేసి, 300లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. సారాయి రవాణాకు ఉపయోగించిన మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులను సంబందిత తహాశీల్దార్ల ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు మౌనిక, ఆర్.కిరిటి, హెడ్‌కానిస్టేబుళ్ల మధు, శ్రీనివాస్, కానిస్టేబుల్స్ యాదగిరి, రాజు, శేకర్, వెంకన్న, నర్సింగరావు, భవాని తదితరులు పాల్గొన్నారు.






## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితమే ఎస్సీ వర్గీకరణ విజయం

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్**

*మల్హర్ రావు, మార్చి 22, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో ఎస్సీ వర్గీకరణ ఫలాలు సాధించుకున్న తరుణంలో ఉద్యమాల సూర్యుడు మాదిగల ఆత్మగౌరవం మాదిగల మహాత్ముడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో 30 సంవత్సరాలు రాజీలేని పోరాటం ముందుకు నడిపించినటువంటి మందకృష్ణ మాదిగ మాదిగ సమాజం మొత్తం ఎప్పటికీ రుణపడి ఉంటుందని గుర్తు చేస్తూ మాదిగలకు 1000 తరాల భవిష్యత్తును అందించిన పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎప్పుడూ మాదిగ సమాజం ఉంటుందని నరేష్ తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ఈ సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఏకైక ఉద్యమం ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ అని కేసారపు నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి తాంద్ర దినేష్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు ఇందారపు సిద్దు మాదిగ ఇందారపు శ్యామ్ మాదిగ మోతే దీక్షి త్ మాదిగ కేసారపు అరుణ్ మాదిగ ఇందారపు హేమంత్ మాదిగ ఇందారపు కుమారస్వామి మాదిగ ఇందారపు సమ్మయ్య మాదిగ మారపాక దేవేందర్ మాదిగ ఇందారపు చరణ్ మాదిగ జంగం అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పాత స్థలంలోనే పంచాయతీ భవనం నిర్మించాలి

*మహాముత్తారం, మార్చి 22, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామపంచాయతీ భవనం పాత స్థలంలోనే నిర్మించాలని కొర్లకుంట గ్రామానికి చెందిన ప్రజలు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలియజేశారు. గత కొంతకాలంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణం గురించి వివాదం చెలరేగగా మంత్రికి శ్రీధర్ బాబుకు, జిల్లా కలెక్టరుకు ఇటీవల గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తెలియజేస్తూ సంతకాలు సేకరించి ఇచ్చారు. దీంతో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ కోసం కాటారం సబ్ కలెక్టర్ మహేంగ్ సింగ్ వచ్చారు. దీంతో ఇరు వర్గాల వాదనలు వినగా మెజార్టీ ప్రజలు పాత స్థలంలోనే భవనం నిర్మించాలని పట్టుబట్టారు. దీంతో సబ్ కలక్టర్ అక్కడినుండి వెళ్ళిపోయారు. అనంతరం ఇరు వర్గాల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ సందీప్ తదితరులు పాల్గొన్నారు



## వేసవిలో ఉపాధి కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**

**ధర్మారావుపేటలో ఉపాధి హామీ పనుల పరిశీలన**

*గణపురం మార్చి 22 ప్రభాతవార్త*



వేసవిలో ఉపాధి హామీ పని స్థలాల వద్ద కూలీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మ్ర అన్నారు. శనివారం ధర్మారావుపేట గ్రామం లో జరుగుతున్న రోడ్డు పనులను అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మ్ర, డి ఆర్ డి ఓ, నరేష్ ఎంపీడీవో భాస్కర్ లు పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మ్ర కూలీలకు పలు సూచనలు చేశారు. కొలతల ప్రకారం కూలీలు పని చేసి రూ.300 వేతనం పొందాలని అన్నారు కూలీలు ఎండలో పనిచేయడం వల్ల వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కూలీలకు సూచించారు. కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్ లను పంపిణీ చేశారు. వారి వెంట ఏపీఓ రాజు, పంచాయతీ కార్యదర్శి షఫీ, బి టి ఎఫ్ రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుండిపడి విద్యార్థి మృతి

*గార్ల, మార్చి22 ప్రభాతవార్త:*



ట్రాక్టర్‌లో వెళ్తు ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుండి పడి విద్యార్థి మృతిచెందిన విషాదసంఘటన మండలంలో శనివారం జరిగింది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పూమ్యతండా గ్రామానికి చెందిన బాణోత్ సాయి(14) తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి ట్రాక్టర్‌లో వెళ్తు ఒక్కసారిగా కుదుపుకు గురై ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుండి జారిపడటంతో ట్రాక్టర్‌టైర్‌పైనుండి పోవడంతో అక్కడికక్కడికే మృతిచెందాడు. గమనించిన స్థానిక గ్రామస్తులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిక్షించి అప్పటికే మృతిచెంది ఉన్నాడని తెలిపారు. బాలుడి మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## బిటి రోడ్డు నిర్మించాలని సిపిఎం రాస్తారోకో

*గార్ల, మార్చి22 ప్రభాతవార్త:*



మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో ఉన్న కొండలమ్మ ఆలయానికి బిటి రోడ్డు నిర్మించాలని సిపిఎం మండల నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి,లు డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామశాఖ ఆద్వర్యంలో ఆలయంల సమీపంలో బిటిరోడ్డు నిర్మించాలని రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గత పభుత్వ హయాంలో అసెంబ్లి ఎన్నికలకు ముందు శేరిపురం క్రాస్ రోడ్డు నుండి ఆలయం వరకు 80లక్షల రూపాయల అంచనా వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు మాజి శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియ శంకుస్థాపన చేసి సంవత్సరం దాటినా నిర్మాణ పనులు పూర్తికాక అసంపూర్తిగా వదిలేసారన్నారు. ఈమార్గంగుండా ప్రయాణించే బాటసారులు, వాహనదారులు నానాయాతన పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈనెలలో రానున్న ఉగాది పర్వదినం ప్రతియేటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నాలుగు రోజులు పాటు కొండలమ్మ ఆలయంలో జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఆలయానికి వెళ్ళే రోడ్డు కంకర తేలిఉండటంతో జాతరకు వచ్చే వేలాదిమంది భక్తులకు అసౌకర్యంగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంటనే స్పందించి సంబందిత అధికారులతో బిటిరోడ్డు నిర్మాణ పనులు జాతరకు ముందుగానే పూర్తి చేసే విధంగా కృషి చేయాలని వారు కోరారు. పార్టి గ్రామకార్యదర్శి వంగూరి కొండయ్య, మాజి ఎంపిటిసి వంగూరి పద్మ, సభ్యులు కె.బాల, వీరభద్రం, గ్రామపెద్దలు వెంకటరెడ్డి. బ్రహ్మాచారి, వీరేషం, సిపిఎం నాయకులు సురేష్, ఆరోగ్యం, మంగమ్మ, ఝాన్సి, నాగమణి, సరోజన, సాయి, తదితరులున్నారు.



## విద్యార్థులకు పరీక్ష మెటిరియల్ అందజేత

*గార్ల, మార్చి22 ప్రభాతవార్త:*

రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ ఆద్వర్యంలో మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామపెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఉన్న సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకుంటు చదివి ఎలాంటి బయాందోళనలకు గురి కాకుండా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకరావాలని వారు కోరారు. అత్యవసర సమయాల్లో రోగులకు రక్తదానం చేస్తు ప్రాణాపాయ స్థితినుండి కాపాడుతు ప్రాణదాతలుగా నిలవడమే కాక సమాజ సేవలో భాగంగా విద్యార్థుల చదువు విషయంలో సంబందిత మెటిరియల్‌ను అందించడం అభినందనీయమని వారు రెడ్‌స్టార్ బ్లడ్‌డోనర్స్ సభ్యులను అభినందించారు. ఈకార్యక్రమంలో రెడ్‌స్టార్ బ్లడ్‌డోనర్స్ క్లబ్‌కన్వీనర్ చింత కొండల్‌రావు, గ్రామపెద్దలు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, చింత ఎల్లయ్య, నూనావత్ నరసింహనాయక్, మల్లెల నాగమణి, మాజి ఎంపిటిసి వంగూరి పద్మ, బ్రహ్మాచారి, కిషన్, యూత్‌నాయకులు వంగూరి కొండయ్య, శ్రీనివాస్, భద్రు, కమిటి సభ్యులు సురేష్, కోటి, మహేష్, తదితరులున్నారు.

## కొత్తపేట పిహెచ్‌సి పరిధిలో 108సేవలు లేక ప్రజల ఇక్కట్లు

*బయ్యారం,మార్చి22,ప్రభాతవార్త:*




మండలంలోని 29పంచాయతీలు, వాటి పరిధిలో సుమారుగా 90గ్రామాలు ఉన్నాయి. మండలకేంద్రంలో మోడల్ హాస్పిటల్, కొత్తపేట-గంధంపల్లి పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. మండలంలో అత్యవసర వైద్యం కోసం రోగులకు అందుబాటులో ఉండే 108వాహన సేవలు కొత్తపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో లేకపోవడంతో ప్రజలు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆరోపిస్తున్నారు. మండలకేంద్రంలో 108 అంబులెన్స్ రెండు వాహనాలు మండలకేంద్రంలోనే అందుబాటులో ఉండడంతో మారుమూల గ్రామాల్లో గర్భిణీలు ఇతర అత్యవసర సేవలకు అందుబాటులో లేక 108వాహణ సేవలు ఏకరువు పెడుతున్నాయని దీని వల్ల ఏజెన్సీ గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే 108వాహన సేవలను కొత్తపేట ఆరోగ్య కేంద్రంలో ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని పలువురు అధికారులు కోరుతున్నారు.

**-పాయం సరిత:స్థానికురాలు**



ప్రమాద సమయంలో మా గ్రామానికి అంబులెన్స్ రావాలంటే చాలా సమయం పడుతుంది. సరైన ఫోన్ సిగ్నల్స్ ఉండవు. ఆపద సమయంలో ఫోన్‌చేసినా సరైన సమయానికి రావడంలేదు. కొత్తపేట పిహెచ్‌సిలో 108అంబులెన్స్ అందుబాటులో ఉంచితే సకాలంలో వైద్య సేవలు అందుతాయి.

## నేడు మండల కేంద్రంలో విద్యుత్తు అంతరాయం

*నల్లబెల్లి, మార్చి 22, ప్రభాతవార్త*

నేడు మండల కేంద్రంలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ హరిబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని విద్యుత్ తీగలకు అడ్డం వచ్చే చెట్ల కొమ్మల కటింగ్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# దారిలో తుంగను పెంచేస్తున్నారు

## మూడేళ్ళుగా పురపాలకం నిర్వాకం!

(ప్రభాతవార్త పరకాల)

ఇంతటి నిరక్ష్య విధుల నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడం పరకాల పురపాలక సంఘానికే చెల్లుతుంది. నిరక్ష్య విధుల నిర్వాహణలో పరకాల పురపాలక అవార్డు విషాదకరమైన విషయం. అక్రమ నిర్మాణాల పట్ల ఉన్న శ్రద్ధ, దృష్టి వారికి వెన్నతో పెట్టిన విద్య, అనేక చోట్ల ప్రభుత్వ భూముల్లో నాలాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న దండుకోవడమే వారి రివాజు. ఇందులో సఫాయి జవాన్ లదే ప్రథమ



ఆధిపత్యం. ఇదిలా ఉంటే మమతా నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరిగాయి. వాటిపై ఎలాంటి చర్యలు లేవు. అలాంటిది మమతా నగర్ నాడు వ్యవసాయ భూములు కొని గృహ నిర్మాణాలు చేసుకున్నారు. తాము ఖరీదు చేసుకున్న భూముల్లోంచి ఇరువైపుల వారు 6 + 6 చొప్పున 12 సీట్ల వెడల్పు రహదారిని వదులుకొని దారి ఏర్పాటు చేసుకున్నారు. అది లోతట్టు ప్రాంతం అలాంటి ఖిఎల్ఖి ఆకారంలో సైడ్ కాల్వలు నిర్మించడంతో వరద నీటికి చెక్ డ్యాం కట్టినట్లు అయింది. అక్కడ నిలిచిన నీటి గుంటలో తుంగ మొలిచి మూడేండ్లు అవుతున్నా పురపాలక సంఘం సఫాయి జవాన్ కు, ఇన్స్పెక్టర్ చెప్పినప్పటికీ రెండు రోజుల్లో తొలిగిస్తామని చెప్పి మూడేళ్ళయిన ఇప్పటి ఎలాంటి చర్యలు లేవు. ఇదిలా ఉంటే ముఖ్యమైంది ఒకటి ఉంది. పరకాల ఎమ్మెల్యేగా గెలుపొంది రేవూరి ప్రకాష్ రెడ్డి మమతా నగర్ లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. తుంగను తొలగించాలని రహదారి సౌకర్యం కల్పించాలని వెంటనే ఆ పనులు పూర్తి చేయాలని పురపాలక సంఘానికి అధికారులను ఆదేశించారు. ఇప్పటి అతిగతి లేక నిరక్ష్యప్ల విధుల నిర్వాహణకు సాక్ష్యం ఇంకేం కావాలి. యథా రాజా తథా అధికారులు అన్న చం దంగా పాలన పరకాలలో కొనసాగడం గమనార్హం. పరకాలలో ఎమ్మెల్యే మార్క్ కానరాక పోవడం పట్ల ప్రజలు విడ్డూరంగా చర్చించుకుంటున్నారు.

## పింగిలి ప్రభుత్వ కళాశాల హనుమకొండ (ఆటానమస్) కళాశాల విద్యార్థినుల ఫీల్డ్ ట్రిప్పు

ప్రభాతవార్త హన్మకొండ( విద్యా విభాగం) మార్చి 22 :

ఈరోజు పింగిలి ప్రభుత్వ కళాశాల హనుమకొండ ఆటానమస్ కళాశాల నుండి హెరిటేజ్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక శాస్త్రాలైన చరిత్ర, రాజనీతి శాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎకనామిక్స్ డిపార్ట్మెంటుల ఆధ్వర్యంలో ఒకరోజు హైదరాబాద్ కు ఫీల్డ్ విజిట్ చేయడం జరిగింది. ఈ కార్య



క్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తిని చంద్రమోళి గౌడ్ ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాలైన గోల్కొండ ఖిలా, సాలార్జంగ్ మ్యూజియం, సెక్రటేరియట్, చార్మినార్ మరియు మక్కా మసీద్ లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు తెలంగాణ వారసత్వ ప్రదేశాల పట్ల విషయ సేకరణ చేశారు. ఇవి తెలంగాణకు చరిత్రకు గర్వకారణాలని వాటిని పరిరక్షించుకొని భావితరాలకు అందించాలని తెలుసుకున్నారు. ఈ ఫీల్డ్ ట్రిప్పులో చరిత్ర అధ్యాపకులు డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ ప్రవీణ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఎకనామిక్స్ అధ్యాపకురాలు డాక్టర్ పద్మ మరియు 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 25న వారాంతపు సంత వేలం

పరకాల మార్చి 22 (ప్రభాత వార్త)

పరకాల పురపాలక సంఘం ప్రతి ఏడాది నిర్వహించే తై బజార్, గొర్రెలు, మేకలు, పశువుల వారపు సంత వేలంపాట ఈనెల 25 ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్టు పురపాలక సంఘం కమిషనర్ వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాటలో పాల్గొన్న అభ్యర్థులు2 లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, 9 బ్యాంకు చెక్కులు, ఐదు లక్షల ఇంటి ధ్రువపత్రాలతో ఈనెల 24 లోపు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించి ఈనెల 25న జరిగే వేలంలో పాల్గొనాలని కోరారు.

# ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం మార్చి 22 :

నేడు, ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ మరియు తెలంగాణ ఫ్రెష్ వాటర్ నెట్వర్క్ సంయుక్తంగా నూతన శ్యాంపేట ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య అధ్యక్షతన ప్రత్యేక అవగాహన



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు సమాజానికి నీటి సంరక్షణ, వృక్ష సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి (దీళివీ) వై. గణేష్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "నీరు మన జీవితానికి ఎంతో విలువైనది. ప్రతి ఒక్క విద్యార్థి ఒక్క నీటి బొట్టిని కూడా వృధా కాకుండా చూసుకోవాలి. అంతేకాకుండా, ఇళ్ల స్థాయిలో వర్షపు నీటి భద్రత గురించి ప్రజలకు తెలియజేయాలి. చిన్న చిన్న మార్పులతోనే పెద్ద ఫలితాలను సాధించవచ్చు" అని చెప్పారు.అలాగే, గత ఏడాది పాఠశాలలో నాటిన మొక్కల సంరక్షణ గురించి ఆయన ప్రస్తావిస్తూ, "విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో నాటిన మొక్కలన్నీ 100!! పెరిగి, రక్షించబడడం అభినందనీయమైన విషయం. ప్రతి ఒక్కరూ మరిన్ని చెట్లు నాటి వాటిని క్రమంగా సంరక్షించాలి. చెట్లు పెరిగితేనే వర్షపాతం సమృద్ధిగా ఉంటుంది మరియు పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుంది" అని అన్నారు.ఈ సందర్భంగా, పాఠశాల ప్రాంగణంలో పర్యావరణ, విద్య, సామాజిక రంగాల నుంచి పలువురు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అలంకారిక మొక్కలను నాటారు. ఖా జీ పే ట్ పురుషోత్తం (యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్), మండల పరశురాములు (కన్వీనర్, తెలంగాణ ఫ్రెష్ వాటర్ నెట్వర్క్), డా. కె. అనితారెడ్డి (కాకతీయ విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యురాలు),పెండ్లి ఉపేందర్ రెడ్డి (అధ్యక్షుడు, ప్రేరణ ఫౌండేషన్), శ్రవణ్ కుమార్, పిట్టల రవి బాబు , రమేష్ (ఉద్యానవనాధికారి),డా. ఆచార్య రవికుమార్ వెల్లుడండి (స్థాపక ప్రధాన కార్యదర్శి, కేర్ క్యూర్) మరియు రాధ (ప్రధానోపాధ్యాయురాలు, ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ పాఠశాల) ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని "నీటి సంరక్షణ, చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణ" గురించి ప్రతిజ్ఞ చేశారు.

# సురేఖ మండల సమైక్య ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం.

శాయంపేట, మార్చి 22, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య పరిధిలోని 841 సంఘాలకు కోటి 59 లక్షల 60 వేల వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినందుకు శనివారం మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయ ఆవరణలో సురేఖ మండల సమాఖ్య అధ్యక్షురాలు శిరీష సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సందర్భంగా ఏపిఎం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం పర్యటనకు వచ్చిన సందర్భంగా మహిళా స్వయం సహాయక సభ్యులతో చేపట్టిన మహిళ శక్తి కార్యక్రమాల గురించి వారితో మాట్లాడి సంతృప్తితో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణం కింద ఉమ్మడి వరంగల్ జిల్లాకు రూ 100 కోట్లు మంజూరు చేశారన్నారని అన్నారు. వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళా సంఘాల మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు కేదారి విజయ్ కుమార్, ప్రభాకర్, హేమలత, సిపిఓ ఆడిటర్లు రామతార ,మల్లేశం వివో అధ్యక్షురాలు పాల్గొన్నారు.







# పెసరు ను పరామర్శించిన బీజేపీ నాయకులు

పరకాల మార్చి 22 (ప్రభాత వార్త)



గుండె శస్త్ర చికిత్స చేసుకొని హన్మకొండ లోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకోంటున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి ని బిజెపి మహిళా మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ పురోహిత్ సంగీత ,బీజేపీ నాయకులు శనివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్క ప్రసాద్, దయ్యాల దేవరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి పొదుపు మరియు పర్యావరణ పరిరక్షణ ద్వారానే మానవజాతి మనుగడ డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం మార్చి 22 :

నేడు 32వ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఏ వి వి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నీటి పొదుపు మరియు వనరుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వాలంటీలను ఉద్దేశించి మాట్లాడుతూ మానవాళి మనుగడకు నీరు ఎంతో ముఖ్యమని దీన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, గ్లోబల్ వార్మింగ్ తదితర వాటితో హిమనినాదాలు లోని మంచు కరిగి నదుల ద్వారా సముద్రాలో కలిసి సముద్రమట్టాలు పెరిగి తీర ప్రాంతాలకు ముప్పు మరియు ఎక్కువ కరగడం వల్ల సరస్సులు నిండి విపత్తులు (కేదారినాథ్ వరదలు వంటివి ) సంభవిస్తాయని ఇలాగే కొనసాగితే జీవనదులు కాస్త కాలానుగుణంగా నదులుగా మారి నీటి ఎద్దడి తీవ్ర అవుతుందని.కావున ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మరియు నీటిని పొదుపు చేయాలని అన్నారు. అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వంలో మనకు లభిస్తున్న త్రాగునీరు /ఉపయోగకరమైన నీరు మూడు శాతం మాత్రమే అని, అందులో 2.97 హిమానినదా లలోనే నిక్షిప్తమై ఉందని ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ తదితర పర్యావరణ మార్పులతో హిమనీనదాలు కరుగుతున్నాయని ఇది ఆందోళన కలిగించే విషయమని ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని "హిమనినదాల సంరక్షణ "అనే అంశాన్ని తీసుకొని వాటిని పరిరక్షించుకోవాలి బాధ్యతపై ప్రపంచ దేశాలు కృషి చేస్తాయని "జలభద్రతతోనే మన భవిష్యత్తు సురక్షితమని" కావున ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాలలో, ప్రాంతాలలో నీటి పొదుపు మరియు పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కలిగించి భవిష్యత్ తరాలకు మంచినీటి అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యకర్తలు విజయరావు, సర్వేశం, రాజు ఎన్ఎస్ఎస్ సీనియర్ వాలంటీర్లు ఫయాజ్, ప్రమోద్, దేవిశ్రీప్రసాద్, వెంకటరమణ, అఖిల్, హరిణి, మన్విత, నవ్య మిన్ను, సిద్ధూ, చిరంజీవి ,సాయి హర్షిత్ ,రాజ్ కుమార్ ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా శ్రేయస్సే..పోలీసుల కర్తవ్యం



జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి ఐపిఎస్.




**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాత వార్త,** ములుగు జిల్లా, వాజేడు మండలంలోని కొంగాల గ్రామంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆ పరిసర ప్రాంత వాసులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథి గా హాజరైన సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని, ప్రజలకు నిత్య అవసరాలైన విద్య, వైద్యం అందక ఎవరు ఇబ్బంది పడకూడదు అని,ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉంటే ఆ ప్రాంత ప్రజలు అభివృద్ధివైపు అడుగులు వేస్తారని, కొంగాల వంటి సుదూర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనే సదుద్దేశంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కాకుండా ఉన్నతంగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు గంజాయి సాగు చేయవద్దని, గంజాయి పంట పండించడం, రవాణా చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయ మాటలు విని మోసపోవద్దని, అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు తారాస పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 కు కాల్ చేసి తెలపాలి అని అన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంపు లో డాక్టర్ మధు కుమార్ (వాజేడు పిహెచ్ సి), డాక్టర్ రవితేజ (పీడియాట్రిక్ డాక్టర్) తేజ హాస్పిటల్ ఏటూరునాగారం మరియు వారి వైద్య సిబ్బంది పాల్గొని ప్రజల ఆరోగ్య స్థితి గతులు పరీక్షి ంచి, ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఎస్పి శివం ఉపాధ్యాయ, వెంకటాపురం సిఐ కుమార్, ఎస్సై లు రాజ్ కుమార్, తిరుపతి, కృష్ణ ప్రసాద్,సివిల్ అండ్ సీఆర్పీఎఫ్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**చదువుని నిరక్ష్యం చేయవద్దన్న జిల్లా ఎస్పీ...**మెడికల్ క్యాంపుని ప్రారంభించిన తరువాత ఎస్పీ బయలుదేరుతుండగా కొంగాల గ్రామ ఉపాధ్యాయుడు వచ్చి, కొంత మంది పిల్లలు బడికి రావడం లేదని, చెడు అలవాట్లకు గురి అవుతున్నారు అని చెప్పి బాధ పడినారు. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ, సదరు పిల్లల ను వారి తల్లి తండ్రులను పిలిపించి వారితో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చినారు. ఆ వెంటనే గ్రామ ప్రజలతో మాట్లాడుతూ తల్లిదండ్రులు భాధ్యత గా తమ పిల్లలను పాఠశాల కు పంపించాలి అని అన్నారు. ఈరోజు వారు చదువుని నిరక్ష ్యం చేస్తే అది వారి భవిష్యత్తు పై ప్రభావం చూపుతుంది అని అన్నారు.



# ప్రభుత్వ గృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలే సిబ్బంది అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ.

**ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రం లో ని బాలసదనం (బాలికలు) లో జిలా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలోనితనిఖీలు నిర్వ హించడం జరిగినది. జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి శిరీష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఛైర్మన్ హోదాలో నేతృత్వం వహించిన జిలా అదనపు కలెక్టర్ శ్రీ మహేందర్ జీ మరియు తనిఖీ బృందం బాలసదనం (బాలికలు) లో త్రైమాసిక తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా బాలల సంరక్షణ గృహం లోని రికార్డులను పరిశీలించడం జరిగినది. అనంతరం హోమ్ లో పిల్లలకు అందుతున్న ఆహారం, ఇతర సౌకర్యాలను గురించి పిల్లలతో ముఖాముఖీ జరిపి తెలుసుకున్నారు. అనంతరం హోమ్ లో ఉన్న సౌకర్యాలు నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఆ తరువాత బాలికల హోమ్ లో పాటించాల్సిన భద్రతా పరమైన జాగ్రత్తలను గురించి బాలసదానం సూపరింటెండెంట్ కు సూచించారు. పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని మ్యాట్రన్ కి సూచించారు. ప్రభుత్వ గృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలే సిబ్బంది అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలి అని అన్నారు అనంతరం జిల్లా సంక్షేమాధికారి శిరీష మాట్లాడుతూ చట్టం లోని నిబంధనల ప్రకారం హోమ్ ను పటిష్టం గా నిర్వహించాలని సూచించారు. హోమ్ లోని



బాలికలకు మన సంరక్షణ గృహం అంటే స్వంత ఇల్లు అనే భావన కలిగేలా పిల్లతో ప్రేమ ఆప్యాయతతో మెలగాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే సైకియాట్రిస్ట్ నమ్రత పిల్లలతో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, సైకియాట్రిస్ట్ నమ్రత, మెడికల్ ఆఫీసర్, ప్రియనేస్తం ట్రస్ట్ వ్యవస్థాపకులు పింగిలి నాగరాజు, సూపరింటెండెంట్ శ్రీమతి సుమతి, మ్యాట్రన్ అరుణ, కృష్ణవేణి, కౌన్సెలర్ రాణి, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, బాలసదనం సిబ్బంది మరియు హోమ్ లోని చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో సీఎంఆర్ మిల్లింగ్ బంద్ 18 రోజులుగా నడవని రైస్ మిల్లులు

### మేడ్చల్ జిల్లాకు బియ్యం చేర్చలేమంటున్న మిల్లర్లు

### ఒక లారీకి రూపాయలు 50 వేల వరకు ట్రాన్స్పోర్ట్ భారంతమ

### ప్రాంతాలకు వెళ్లిపోయిన బీహార్ హమాలీలు

**ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో సీఎంఆర్ ధాన్యం మిల్లింగ్ నిలిచిపోయింది. ములుగు జిల్లా నుండి మేడ్చల్ జిల్లాకు బియ్యం సరఫరా చేయాలంటూ సివిల్ సప్లై కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మిల్లర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ధాన్యం మిల్లింగ్ చేయడంలో అదనంగా ఒక్కొక్క మిల్లర్ రూపాయలు 40 లక్షల రూపాయలతో షార్ట్ టెక్స్ మిల్లును ఏర్పాటు చేసి పెను భారంతో కుంగి పోతున్నారు. ఈ సమయంలో సివిల్ సప్లై రాష్ట్ర కమిషనర్ చౌహాన్ ములుగు జిల్లా నుండి బియ్యాన్ని మేడ్చల్ జిల్లాకు రవాణా చేయాలని పేర్కొంటూ ఆదేశాలు ఇవ్వడంతో మూలికే నక్కపై తాటిపండు పడ్డ చందముల ములుగు జిల్లా మిల్లర్ల పరిస్థితి ఉంది. ప్రస్తుత ములుగు జిల్లాలో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్లర్లు సిఎంఆర్ ధాన్యం సుమారు 42 శాతం ప్రభుత్వానికి అందజేశారు. ముమ్మరంగా ధాన్యం మిల్లింగ్ చేస్తున్న క్రమంలో ప్రభుత్వ ఆదేశాల కారణంగా ఒక్కొక్క లారీకి రూపాయలు 40 వేల నుండి 50 వేల వరకు ట్రాన్స్పోర్ట్ చార్జీలు అదనంగా పడుతున్నాయని మిల్లర్లు ఆవేదన చెందుతున్నారు. తాము మేడ్చల్ జిల్లాకు బియ్యం సరఫరా చేయలేమని పేర్కొంటూ జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో జిల్లా మంత్రి సీతక్కను కలిసి



వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లాకు సీఎంఆర్ బియ్యం సరఫరా చేయడంతో తాము పూర్తిస్థాయిలో నష్టపోతామని మిల్లర్లు ప్రభుత్వానికి నివేదించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు. గతంలో బిల్లింగ్ చేసిన చార్జీలతో పాటు ట్రాన్స్పోర్ట్ బిల్లులు సైతం రాలేదని, తిరిగి మేడ్చల్ బి జిల్లాకు బియ్యం సరఫరా చేయడానికి సుమారు 300 కిలోమీటర్లు అదనపు ట్రాన్స్పోర్ట్ చార్జీలు పడతాయని వారు పేర్కొంటున్నారు.




## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఎల్ రవి




**ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. అనేక మైన సమస్యలు వచ్చాయని ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి మాట్లాడుతూ సమయపాలన లేకుండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ములుగు మండలంలోని ముద్ద నూరు తండా, పందికుంట, నౌశతండా ప్రభుత్వ పాఠశాలలో ఇష్టాను సారంగా ఉపాధ్యాయులు వచ్చి పోతున్నారు పేద మధ్యతరగతి విద్యారు లు చదువు చెప్పలేని పరిస్థితిలో ఉన్న ఉపాధ్యాయులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారుల నిరక్ష్యం వల్లనే ఆయా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిరక్ష్యం చేస్తున్నారని అదే విధంగా ఉపాద్యాయులు ఫోన్లు పట్టుకొని కాలక్షేపం చేస్తున్నారు అన్నారు అదేవిధంగా ఆయా పాఠశాలలో కనీసం త్రాగునీరు , బాతు రుములు ,ఫ్యాన్లు లేక పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయని వెంటనే ఆ పాఠశాలలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ములుగు జిల్లాకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

*ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :*

వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ములుగు జిల్లాకి 16 బ్యాటరీస్ ప్రేయర్లు, 16 పవర్ స్ప్రేయర్లు, 8 రోటవేటర్లు, ఏడు ట్రాక్టర్ డ్రాన్ ఇంప్రూవ్మెంట్స్, నాలుగు ట్రాక్టర్లు, రెండు సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, రెండు బ్రష్ కట్టర్స్, ఒక్క డ్రోన్, ఒక పవర్ టిల్లర్, ఒక పవర్ విడర్ కేటాయించడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి వ్యవసాయ పరికరాలను మహిళా రైతులకు మాత్రమే 50!! రాయితీ మీద ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి కల మహిళా రైతు సోదరులు మీ సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న గోపినాథ్

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

మండలానికి చెందిన 'ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్' బ్యానర్ కింద సామాజిక, విద్యా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన ఈ ఉపాధ్యాయుడు తన వృత్తిని కొనసాగిస్తూనే పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. కాగా హర్యానా రాష్ట్రంలో ఉన్న మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు కింద గోపినాథ్‌కు డాక్టరేట్ పురస్కారం అందజేసారు. మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు కింద ప్రతి సంవత్సరం వీరు వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డులు అందజేసే కార్యక్రమంలో భాగంగా శనివారం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో గోపినాథ్‌కు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్, సుప్రింకోర్టు అడ్వకేట్ డాక్టర్ రామ్ అవతార్‌శర్మ చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేసారు. గోపినాథ్ గతంలో డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు కూడా అందుకున్నారు. కాగా తాజాగా డాక్టరేట్ పురస్కారం పొందిన గోపినాథ్‌ను ఆయన బంధుమిత్రులు, సహ ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.

# అటవీ శాఖ అవినీతి అధికారి అరెస్ట్

**తునికాకు బోనస్ చెల్లింపుల్లో భారీ కుంభకోణం**

**అమాయక కూలీలపై నెట్టేందుకు యత్నం**

**రేంజ్ అధికారి బాలరాజు అరెస్ట్**

**వివరాలు వెల్లడించిన ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం** తునికాకుబోనస్ చెల్లింపుల్లో భారీ కుంభకోణానికి పాల్పడి అమాయక కూలీలపై నెట్టేందుకు యత్నించిన అవినీతి ఫారెస్ట్ రేంజ్అధికారి బాలరాజు పైకేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టుకు పంపిన సంఘటన శనివారం చోటుచేసుకుంది స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తెలిపిన వివరాల ప్రకారం గ తంలో ఫారెస్ట్ రేంజ్ అధికారిగా కన్నాయి గూడెం. ఏటూరు నాగారం ఇన్చార్జి రేంజ్ అధికారిగా పనిచేసిన బాలరాజు తునికాకు కూలీల బోనస్ డబ్బులు 2 లక్షల 70 వేల రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు స్థానిక ఫారెస్ట్ అధికారులు ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి శనివారం అరెస్ట్ చేసి కోర్టుకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బాలరాజు ఔట్సోర్సింగ్ కూలీలఅకౌంట్లో నగదు బోనస్ డబ్బులు పడడంతో ఇట్టి డబ్బులు డ్రా చేయించుకొని తన స్వంతానికి వాడుకొని అక్రమాలకు పాడినట్లు నిర్ధారణ కావడంతో ఫారెస్ట్ రేంజి అధికారి ఫిర్యాదు మేరకు రేంజ్ అధికారి బాలరాజు ను అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసి కోర్టుకు తరలించి నట్లు ఏ ఎస్ పి తెలిపారుఅవినీతి అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా చూస్తూ ఊరుకునేలేదని చర్యలు తప్పవని అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# మానవాళి మనుగడకు నీరే ఆధారం

**నీటిని పొదుపు చేయకపోతే భవిష్యత్ తరాలకు ఎంతో ముప్పు.**

**ములుగు జిల్లా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె శ్రీనివాసరావు.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** శనివారం యువతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా చాల్వాయి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో భూగర్భ జల శాఖ ములుగు వారి సహకారంతో చల్వాయి గ్రామ రైతులకు, పాఠశాల విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె. శ్రీనివాసరావు, జిల్లా భూగర్భ జల అధికారి ములుగు హాజరై నీటి ప్రాధాన్యత మరియు వివిధ మండలాలలో భూగర్భ జలాల పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా వారు రైతులకు విద్యార్థినిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హిమాని నదులను సంరక్షించుకొనుట గురించి మరియు భూగర్భ జలాలను సంరకంచుకొనుట గురించి మెలకువలను పద్ధతులను క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు మానవ మనుగడకు అత్యంత ప్రధానమైనటు వంటిదని నీటిని సహజ వనరులుగా మనం పొదుపు చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని ఇప్పుడు భూగర్భ జలాలను పొదుపు చేయలేకపోతే భవిష్యత్ తరాలు ఎంతో పెద్ద ముప్పుని అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎంపీడీఓ, గోవిందరావుపేట జవహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భూగర్భ జలాలు సంరక్షించుకోవడం మనందరి ప్రాథమిక బాధ్యత అని అందుకు రైతులు పాఠశాల విద్యార్థులు కృషి చేయాలన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవిందరావపేట మండలంలో చలువాయి గ్రామంలో మరియు ఇతర గ్రామాలలో భూగర్భ జలాలు గతం కంటే తక్కువ స్థాయిలో నమోదవుతున్నాయని ఇందుకు ప్రతి ఒక్కరు వారి ఇంటి వద్ద ఇంకుడు గుంతల్ని నిర్మించుకొని వారి వంతుగా భూగర్భ జలాల పెంచుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మరొక ఆతిథిగా జె.ఓంకార్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హాజరై మాట్లాడుతూ, ప్రపంచ నీటి దినోత్సవం రోజున పురస్కరించుకొని చాలా చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, భూగర్భ జలాలను హిమాని నదులను సంరక్షించుకోవడం మానవాళి మనగడకు ఎంతో ముఖ్యమని ఇలాంటి అవగాహన కార్యక్రమాలని రైతులకు పాఠశాల విద్యార్థులకు అనేకం ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు భూగర్భ జల శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల విద్యార్థులు వారి నిత్యజీవితంలో నీటి యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, నీటి పొదుపుని పాటించి నీరును పొదుపుగా ఉపయోగించాలని సూచించారు. అనంతరం రీసోర్స్ పర్సన్ బండారి అనిల్ కుమార్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో రైతులకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఎంపీవో శరత్ బాబు, చల్వాయి గ్రామ కార్యదర్శి భారతి, కేజీబీవీ ప్రత్యేక అధికారి వెంకట లక్ష్మి, యువతరం యూత్ అధ్యక్షులు పి. దశరథం మరియు ఛల్వాయి గ్రామ రైతులు 50మంది, విద్యార్థులు 120 మంది పాల్గొన్నారు.

## అటవీశాఖలో అవినీతి అలజడి.?

**తునికాకు బోనస్ కాజేసిన తథంగం**

**ఈ ఒక రేంజిలోనేనా ? తాడ్వాయిలో కూడనా**

**తిరగబడ్డ కూలీలు, బయటపడ్డ బాలరాజు బాగోతం**

**లక్షల బోనస్ లక్షనంగా బోంచేశారు.**

**తాడ్వాయిప్రభాతవార్త(మార్చి22)** అటవీశాఖలో తునికాకు బోనస్ కాజేసిన అవినీతి బాగోతం అటవీశాఖ డివిజన్ లో బయటపడింది. కూలీలు తిరుగు బాటుచేయడంతో లక్షలాది రూపాయలు ఓరేంజి అధికారి స్వాహచేసిన ఉదంతం భయటపడటం అటవీశాఖలో కలకలం రేపింది. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం సబ్ డివిజన్ లో పనిచేస్తున్న ఓరేంజర్ తునికాకు బోనస్ కాజేసిన ఉదంతం సంచలనం సృష్టించింది. కేవలం డివిజన్ లోపలేనా? మిగతా మండలాల్లో ఈబాగోతం జరిగింది?అనేది చర్చానీయంగా మారింది. తాడ్వాయి,పస్రాలో కూడలక్షలాది తునికాకు బోనస్ రాలేదు ఇక్కడ కూడబోనస్ డబ్బులు కాజేసినరా?అనె అనుమానాలు సర్వత్ర వస్తున్నాయి. సబ్ డివిజన్ కార్యలయంలోనేనా? మిగతామండలాల్లో కూడజరిగందా ఆనేది ప్రజలో భహిరంగానె అంటున్నారు. తునికాకు బోనస్ అవినీతి బాగోతంగా మారిందంటున్నారు

## పెన్షన్ ధరఖాస్తులకు అవకాశం కల్పించాలి

<u>*కేసముద్రం, మార్చి 22, ప్రభాతవార్త*</u>

ఆసరా పెన్షన్ మంజూరు కొరకు అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజాప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందించే ఆసరా పెన్షన్ల కోసం ఎంతో మంది ఎదురు చూస్తున్నారని, వారు ధరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఐదేళ్లుగా సదరం క్యాంపుల ద్వారా దివ్యాంగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, వైకల్య ధృవీకరణ పత్రాలు పొంది ఇప్పటికీ పెన్షన్ పొందే అవకాశం లేక అవస్థలు పడుతున్నారన్నారు. వృద్ధులు, వితంతువుల పరిస్థితి కూడా అదే విధంగా ఉందన్నారు. వీరందరికి ప్రస్తుత ప్రజాప్రభుత్వం చేయూత ఇవ్వాలని, ప్రజా సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారి తనం ప్రదర్శించాలని అన్నారు. వీటి అమలుకు ప్రభుత్వాధికారులకు పూర్తిస్థాయిలో నిర్ధిష్టమైన మార్గదర్శకాలు, స్వేచ్ఛను ఇవ్వాలని, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పథకాలు నిజమైన లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని, అప్పుడే ప్రజల్లో ప్రభుత్వం మీద విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇందిరిమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో చోటు చేసుకుంటున్న రాజకీయ ప్రమేయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, కొందరు ఎంపిడిఓలు ఇందుకు తలొగ్గి లబ్దిదారుల పేర్లను ఎంపిక చేసారన్న విషయం ప్రచారమవుతున్నదని, అలాంటి అధికారుల వృత్తి నిబద్దతను వారికే వదిలేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా సంక్షేమ పథకాల అమలులో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని విష్ణువర్ధన్ కోరారు.




## బెట్టింగ్ యాప్స్ వలలో యువత చిక్కుకోవద్దు

**ఎస్ ఐ. టీవీఆర్ సూరి.**



**మంగపేట మార్చి22, ప్రభాతవార్త.** మంగపేట మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి. ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ వల్లన ఆన్లైన్ బెట్టింగ్స్ అడీ ప్రాణాలు పోగొట్టుకున్న యువతను మనం చూస్తూ ఉన్నాం ఇలాంటి సంఘటనలు మన మండలంలో జరగకుండా చూసుకునే బాధ్యత మనదే దీనికి తల్లిదండ్రులు చేయాల్సిన బాధ్యత తమ పిల్లలు ఫోన్లలో ఏం చేస్తున్నారనే విషయంపై గమనిచాలి. తల్లిదండ్రులు పిల్లలకు అవసరానికి మించి డబ్బులు ఇవ్వకూడదు. బెట్టింగ్ లకు, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని మంగపేట ఎస్ ఐ. టీవీఆర్ సూరి మండల ప్రజలను కోరారు. ఆన్ లైన్ బెట్టింగ్ అలాంటి బెట్టింగ్కు పాల్పడే వారి పై కఠినంగా వ్యవహరిస్తామని ,క్రికెట్ బెట్టింగ్తో ఆర్థికంగా దెబ్బతింటారు. యువత వీటికి దూరంగా ఉండే విధంగా చూసుకోవాలి వినోదం కోసం ఆడే ఆటను వినోదంగానే చూడాలి. బెట్టింగ్ సరదాగా మొదలై వ్యసనంగా మారుతుంది. మొబైల్ ఫోన్ లలో బెట్టింగ్ యాప్ ఉన్నా కేసులు నమోదు చేస్తామని. సమాచారం అందిచిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. మంగపేట మండలములో ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయవద్దని చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## టైలర్ అంత: క్రియలకు భారీగా హాజరైన ప్రజలు

**ఇస్మాయిల్ సేవలు మరుపు రానివి**

**ప్రజల మధురజ్ఞాపకాల్లో ఉన్న టైలర్,**

**ఎంతోమందికి కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చినటైలర్.**



తాడ్వాయిప్రభాతవార్త(మార్చ22)సీనియర్ టైలర్ గ ఎదిగిన ఇస్మాయిల్ అంత: క్రీయలకు బారీగ ప్రజలు, ప్రజాప్రతినిదులు జూనియర్ టైలర్స్ అంత: క్రియలకు హాజరయ్యారు అనారోగ్యంతొ ఇస్మాయిల్ మృతిచెందడం మరువలేక పోతున్నారు. బందువులు, ముస్లీం సోదరులు మహిళలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, యువకులు తరలివచ్చారు. బాంబులు కాల్చుతు ఆంత:క్రీయలను ఆడంబరంగా చేశారు. కాటాపురం తొపాటు మ్డలవ్యాప్తంగా తెలసిన వారంతా హాజరయ్యారు. టైలర్ ఇస్మాయిల్ ఆకస్మిక మృతిచెందడం అందరిని కలచివేసింది. కుటుంబసభ్యులు శోకసముద్రం వలెరోదించారు. కుటుంబాన్ని పోషించే ఇంటికి పెద్దమృతిచెందడం కుటుంబం తట్టుకోలేక రోదించసాగారు. మనుమరాలు, బార్య ఉన్నారు కుట్టమిషన్ సాయంతొ బట్టలు కుట్టి పొట్టపోసుకునేది. రామాలయ వీదంతా ప్రజానికంతొ నిండిపోయింది. గ్రామంతొ పాటు అందరు మనుసులొ పేరుపొందాడు. గడసిన 65 ఏండ్లుగా టైలర్ గపనిచేసి అన్నివర్గాల ప్రజల హృదయాలలొ మంచివ్యక్తిగ నిలిచాడు. వివిధపార్టీలకు చెందిన నాయకులు ఇస్మాయిల్ అంత: క్రీయలకు హాజరై కన్నీటి పర్యంతం అయ్యారు.

# సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుపై అవగాహన సదస్సు

భూపాలపల్లి, మార్చి22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఎన్పీడిసిఎల్ ఆధ్వర్యంలో పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసుకోవటం కోసం ధరఖాస్తు చేసుకున్న భూపాలపల్లి, ములుగు జిల్లా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకం కింద భూపాలపల్లి జిల్లాలో 115, ములుగు జిల్లాలో 49 మంది ధరఖాస్తు చేసుకోగా టీజీ ఎన్పీడిసిఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పథకం వివరాలను తెలియజేశారు. అలాగే రైతులు అడిగిన సందేహాలకు నివృత్తి చేశారు. ఈ పథకం కింద ఏర్పాటు చేసే సోలార్ పవర్ ప్లాంట్‌కి 0.5 మెగావాట్ పవర్ ప్లాంట్‌కు అందాజ 1.5 నుండి 1.75 ఎకరాల భూమి, అలాగే 1 మెగావాట్‌కు 3 నుండి 3.5 ఎకరాలు, 2 మెగావాట్‌లకు 7 నుండి 8 ఎకరాల భూమి అవసరం పడుతుందన్నారు. యావరేజ్‌గా ఒక కిలోవాట్‌కు నాలుగు యూనిట్‌ల విద్యుత్‌ను



ఉత్పత్తి చేయవచ్చని, ఈ ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు ఒక యూనిట్‌కు 3.13 చొప్పున సంస్థ నుండి ప్రతి నెల చెల్లించబడుతుందని తెలిపారు. ఒక 1 మెగావాట్ ప్లాంట్ సంవత్సరంలో 52 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. అలాగే 1 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సుమారు 3.1 నుండి 3.5 కోట్లు పెట్టుబడి అవుతుందని వెల్లడించారు. అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద లోను తీసుకుంటే ఈ పథకంకు రెండు కోట్ల వరకు రుణాలను ఆరు శాతం వడ్డీకి బ్యాంకులో మంజూరు చేస్తారని తెలిపారు. విద్యుత్ సంస్థ తోటి 25 సంవత్సరాల వరకు పవర్ పర్చేస్ అగ్రిమెంట్ ఉంటుందని, పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయటానికి స్థలం విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఐదు కిలోమీటర్ల పరిధి లోపల ఉండాలన్నారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న రైతులు ముందుగా ఒక లక్ష రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని, అలాగే ఈ మొత్తం 15 నెలల తర్వాత పూర్తిగా రిటర్న్ చేయబడునని తెలియజేశారు. ఈసోలార్ ప్లాంట్ ఈఏడాది డిసెంబర్ 15 నాటికి పూర్తి చేసుకొని వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, ములుగు అడిషనల్ కలెక్టర్ సంపత్‌రావు, భూపాలపల్లి సూపరెండెంట్ ఇంజనీర్ మల్చూర్‌నాయక్, టీజీ రెడ్కో డీఎం కే పందారి, డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వర్‌రావు, టెక్నికల్ ఇజనీర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం భూముల కేటాయింపుపై సమీక్షా

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాటారం, మహాదేవపూర్ మండలాల్లో ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు, అలాగే రేగొండ మండలంలో బుద్దారం నుండి రామన్నగూడెం తండా వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన భూముల కేటాయింపు విషయమై అటవీ శాఖ అధికారులతో సమీక్షి ంచారు. అటవీ, రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్ బి, మెగా ప్రాజెక్టు అధికారులకు అవసరమైన భూముల కేటాయింపునకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, ఈ ఈ యాదగిరి, తహసీల్దార్లు, మెగా ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సకల జీవకోటికి నీరు ప్రాణాదారం

## -ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు

నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త

ఈ భూమిపైన సకల జీవకోటికి నీరు ప్రాణాదారమైనదని శానిటరి ఇన్‌స్పెక్టర్ నాగరాజు అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నర్సంపేట మున్సిపాలిటీలో ప్రతిభ స్వచ్ఛంద సేవా సంస్థ, మున్సిపాలిటీ, జిల్లా నీటిపారుదల శాఖ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శానిటరి ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ పట్టణీకరణ వల్ల అడవులు నశించి పోయి భూమి అంతా సిమెంటు కాంక్రీట్ జంగల్‌గా మారి భూమిలో నీరు ఇంకిపోకుండా అయ్యి భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతాయని అన్నారు. దీనికి జాగ్రత్తలు వహిస్తూ ప్రతి ఒక్క ఇంటి నిర్మాణంలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. లేనిచో నీరు లేక చెన్నై బెంగుళూరు లాగా వారికి ఒక్కసారి మాత్రమే స్నానాలకు, త్రాగడానికి కూడా




నియంత్రణతో నీళ్లను లీటర్లలో కొలిచి ఇచ్చే దుర్భర స్థితులు వస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, మున్సిపాలిటీ మేనేజర్ సంపత్‌కుమార్, ఇరిగేషన్ డిపార్టుమెంట్ సూపరెండెంట్ రాజు, సీనియర్ అసిస్టెంట్ సూర్యతేజ, జూనియర్ అసిస్టెంట్ శివ, టెక్నికల్ ఆఫీసర్ నర్సింగరాజు, ప్రతిభ సంస్థ నుండి వెంకటేశ్వర్లు, వినియోగదారుల జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం, మున్సిపాలిటీ సిబ్బంది, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

-గురిజాల పాఠశాలలో....

జడ్పిహెచ్ఎస్ గురిజాల పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం స్ఫూర్తిదాయకరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నీటి వసతి కలిగిన ఏకైక గ్రహం భూమి అని అన్నారు. నీరు భూమిపై ఉన్న ప్రాణకోటికి జీవనాధారం అని వివరించారు. నీరులేకుంటే ఈ సృష్టి మనుగడ లేదని అంటూ ప్రతి విద్యార్థి నీటిని పొదుపుగా వాడుకోవాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఎంఎ సాదత్, ఎ.చంద్రకళ, ఎం.నాగరాజు, ఎండి.రాయబోస్, వి.రవికుమార్, బీ.రవీందర్, బీ.రమేషన, ఎం.రాజేష్, సిహెచ్ సంతోష్, కే, రాహుల్, డి.రమేషన, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 73వ షెడ్యూల్‌లలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

-బిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త



73వ షెడ్యూల్‌లలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయాన్నే పోలీసులు ఇండ్లలోకి వచ్చి బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి అనంతగిరి రవి, ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ గుంపెల్లి మునీశ్వర్ అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంటే ప్రభుత్వ పోలీస్ వాళ్లని ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అమలుకు కార్మికులు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక నిర్బంధాన్ని ప్రయోగించి కార్మిక ఉద్యమాలను అణిచివేయాలని చూడడం రాష్ట్ర ప్రభుత్వం అవివేకమని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గ పోరాటాలను అణిచివేస్తే ఏమి జరిగిందో గుర్తురిగి పాలన చేయాలని హితవు పలికారు. ఎన్ని ఉద్యమాలను అణిచివేయాలని ప్రభుత్వం చూస్తే అంత వ్యతిరేకత ప్రజల్లో వస్తదని అన్నారు.

## జయముఖిలో బీఈడీ విద్యార్థుల వీడ్కోల కార్యక్రమం

చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త

స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బీఈడీ విద్యార్థుల వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో 2024-26 విద్యా సంవత్సరానికి గాను చదువుతున్న ట్రేనీ టీచర్లు ఘనంగా వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఓఎస్డి చంద్రశేఖర్‌రెడ్డి బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. రెండేళ్ల కాలం ఎలా గడిచిపోయిందని తాము ఎంతో శిక్షణ పొంది అనుభవం వచ్చిందన్నారు. సమాజానికి తాము నాణ్యమైన విద్యను అందించి ఆదర్శంగా నిలుస్తామన్నారు. అధ్యాపక బృందం యుమనాచార్యులు, వాసవి, కుమారస్వామి, చిన్నబాబు, ట్రేనీటీచర్లు నవీన్, సందీప్, రాజశేఖర్, రాజు, యామిని, ప్రనిత, అఖిల తదితరులు పాల్గొన్నారు.



## నీటిని పొదుపుగా వాడుకోవాలి

దుగ్గొండి, మార్చి 22, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరు నీటిని వృదా చేయకుండా పొదుపుగా వాడాలని బాలవికాస కోఆర్డినేటర్ రజిత అన్నారు. మండలంలోని తిమ్మంపేట, తొగర్రాయి గ్రామాల్లో శనివారం బాలవికాస ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలను పెంపొందించే విధంగా చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రఘు, జుమ్మిలాల్, రాజు, భద్రయ్య, ప్రకాష్, కనుకయ్య, మాజీ సర్పంచ్ ఒడేటి తిరుపతిరెడ్డి, బాలవికాస ప్రతినిధులు రజిత, దేవేందర్, రమాదేవి, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో దెబ్బతిన్న మొక్కజొన్న పంట

చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త



మండలంలో గురువారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాలతో మండలంలో పలు గ్రామాల్లో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొన్నారు. అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా ఉరుములు మెరుపులు, గాలితో వర్షం కురిసిందన్నారు. దీంతో మండలంలోని బాపునగర్ ఎల్లాయిగూడెం శంకరంతండ తదితర గ్రామాల్లో చేతికందిన మొక్కజొన్న పంట నేలకొరిగిందన్నారు. ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన కర్రె రాజ్‌కుమార్ అలాగే మరికొందరి రైతుల పంట దెబ్బతిందన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

## మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రభుత్వం కల్పించిన ప్లాట్లు లేఔట్ల క్రమబద్ధీకరణ సువర్ణ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి సూచించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పురోగతి, నాన్ కమర్షియల్ గా అనుమతి పొంది కమర్షియల్ గా వినియోగిస్తున్న భవనాల గుర్తింపు, నాలాల విస్తరణ, ఎన్క్రోచ్మెంట్ల తొలగింపు తదితరాంశాలపై పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షి ంచి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్న ప్లాట్ల, నాన్ లే అవుట్ లకు ఈనెల 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25!! రాయితీకి అవకాశం కల్పించిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లన్నారు. ప్లాట్ల కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా ఈ నెల 31 తేదీలోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25!! రాయితీ వర్తిస్తుంద న్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణ అవకాశాన్ని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఎల్లారేస్ కొరకు ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కొరకు సంబంధించి ఏదైనా సలహా కోసం జి డబ్ల్యు ఎం సి వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పది హెల్ప్ డెస్క్ లలో సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కేవలం ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని మేయర్ కోరారు. అర్హులైన వారికి ఆర్పీల ద్వారా ప్రతిరోజు ఫోన్ ద్వారా గుర్తు చేస్తూ వారిలో అవగాహన కల్పించిప్లాట్లు క్రమబద్ధీకరణ చేసుకునేలా చూడాలన్నారు.క్రమబద్ధీకరించని ప్లాట్లల్లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని తెలిపారు.జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో లక్ష ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రాగా 68 వేలు ఆమోదం పొంది, 3 వేల మంది ఫీజు కట్టారని, 1200 మందికి ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు ఇవ్వడం జరిగిందన్నారు.బల్దియా వ్యాప్తంగా గృహ వినియోగానికి అనుమతులు పొంది కమర్షియల్ గా వియోగించుకుంటున్న భవనాలను నియమించిన బృందాల ఆధ్వర్యంలో గుర్తించి వాటి పన్నును రివైజ్ చేయాలని, ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని, మేయర్ ఈ సందర్భంగా అధికారులను కోరారు.వచ్చే వర్షాకాలంలో నగర ముంపు నివారణ నిమిత్తం చేపట్టే చర్యలలో భాగంగాహన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో నియమించిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ఏప్రిల్ 15వ తేదీ నుండి గ్రేటర్ వరంగల్ లోని ప్రధాన నాలాలను విస్తరణ చేయడంతో పాటు నాలాల కిరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని మేయర్ ఆదేశించారు.ఈ సమావేశంలో బల్దియా సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, నశ్రీన్ బానో, ఇంచార్జి ఇర్షాద్, రజిత, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.



# చర్లపల్లి పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం

*నడికూడ, మార్చి 22,ప్రభాతవార్త :*

హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పచ్చని చెట్లతో, పారే నదులతో, అందమైన పక్షులు, అలరించే జంతువులతో, ఎన్నో జీవుల్ని కలిగి వున్న గ్రహం ఈ భూమి. ఈ జీవులన్నిటి మనుగడకు కావలసినది నీరు. అటువంటి నీటిని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, ప్రజలకు అవగాహన కలిగించుటకు 1993వ సరాలో ఐక్యరాజ్యసమితి మార్చి 22ని ఖిఅంతర్జాతీయ జల దినోత్సవంఖిగా ప్రకటించిందని,భూమి ఏర్పడినప్పుడు ఎంత నీరయితే ఉందో, ఇప్పుడు కూడా అంతే నీరు ఉంది. పెరగడం కాని, తరగడం కాని లేదు. కానీ ప్రపంచ జనాభా నిత్యం పెరుగుతునే ఉంది. అందుకే కోట్లాది మంది నీటి కోసం కటకటలాడుతున్నారు.భూమి మీద ఉన్న నీటిలో 97శాతం ఉప్పునీరు. కేవలం 3 శాతం మాత్రమే మంచినీరు. ఈ నీటిని మనం చాలా పొదుపుగా ఉపయోగించుకోవాలని, ప్రపంచంలో భారీయుద్ధాలలో చనిపోయిన వారికన్నా కలుషిత నీరు తాగడం వలన మరణించిన వారి సంఖ్య ఎక్కువని, సంవత్సరానికి 40 లక్షల మంది కలుషిత నీరు తాగి మరణిస్తున్నారని అన్నారు.కాబట్టి, నీటిని పొదుపుగా వాడుట, కలుషితం అవకుండా కాపాడుట మన అందరి యొక్క బాధ్యత అని,సకల చరాచర జీవకోటికి ప్రాణాధారం నీరు, నీరు లేక జీవకోటి మనుగడ లేదని అన్నారు. అనంతరం జల ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచరాజు కుమార్ అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ ్ర, నందిపాటి సంధ్యా, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి అక్రమ అరెస్టులు

## అప్రజా స్వామీకం అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నా..

## జిల్లా అధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో స్థానిక పోలీస్ స్టేషన్లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రణీత్ గౌడ్ ను అరెస్టు చెయ్యడం విడ్డూరం అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి నుండి ఎట్లాంటి కార్యక్రమం పిలుపులేకున్నా హనుమకొండ జిల్లా కేంద్రంలో ప్రణీత్ గౌడును అరెస్టు చెయ్యడం పై. ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, జిల్లా సహ య కార్యదర్శి కసరబోయిన రవితేజ , జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్, బొట్టు హరీష్, మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాయకులను అర్ధరాత్రి ఇళ్లల్లో చొరబడి అరెస్టు చేయడం అప్రజస్వామికం ఈ అరెస్టును ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నధని అని ఈ సంధర్భంగాఅన్నారు..ఎలాంటి పిలుపులు కార్యక్రమాలు లేనప్పుడు సమాచార లోపంతో అక్రమ అరెస్టులు చేయడం చాలా బాధాకరం దీనివల్ల వ్యక్తుల వ్యక్తిగత పనులకు ఆటంకాలు ఏర్పడమే కాకుండా మానావాలికి విరుద్ధమని అన్నారు అలాగే విద్యారంగ సమస్యల పరిష్కరించి విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని. అరెస్టు చేసిన నాయకులను బెషరతుగా విడుదల చేయాలని ఒక ప్రకటనలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషాబోయిన సంతోష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు..



# ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సిల్లులు పంపిణీ.....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని ధామెరా గ్రాములో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన గీత అధ్యక్షత న జరిగిన అవగాహనా సదస్సు లో ముఖ్య అతిథిగా కాజీపేట పురుషోత్తం ,విశ్రాంత అటవీ అధికారి మరియు యు ఎఫ్ ఈ అధ్యక్షులు..నీటి పొదుపు,నీటి కాలుష్య నివారణ,ఇంకుడు గుంతల ఏర్పాటు మరియు చెట్ల పెంపకం,,జిల్లా అటవీ ప్రాంత సంరక్షణ అంశాలపై అవగాహన ఉపన్యాసం తో పాటు అందరి చేత నీటి ప్రతిజ్ఞ చేయించారు.అలాగే సదాశయ అవయవ దానం ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ అవయవ దానం ,నీటి కాలుష్య నివారణ ల గురించి ఉపన్యసించారు. మరియు పిట్టల రవి బాబు,ఓరుగల్లు సొసైటీ బాధ్యులు నీటి విలువ,నీటి హన్మకొండ మండల జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ శాస్త్రీయ దృక్పథం పెంచుకొనుట,మూఢ నమ్మకాలు నిర్మూలించుట మొదలయిన అంశాలు ఉన్నాయి.ఇట్టి కార్య క్రమాన్ని కుమార స్వామి , బయో సైన్స్ ఉపాధ్యాయుడు కార్యక్రమాన్ని కొనసాగించారు.. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు సుజాత,, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సాల మేన్ మొదలగు వారి తో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఒకే దేశం ఒకే ఎన్నిక" పై విస్తృత సమావేశం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండల కేంద్రంలో శనివారం భాజపా మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్ అధ్యక్షతన "ఒకే దేశం ఒకే ఎన్నిక" పై వెంకటాపూర్ మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై వారు మాట్లాడుతూ.. "ఒకే దేశం ఒకే ఎన్నిక" అనే కార్యక్రమం భారతదేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దీని ద్వారా ఒకేసారి ఎన్నికలు జరిగితే ఆ దేశం ఆర్థికపరంగా, అభివృద్ధి పరంగా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా డబ్బు ప్రలోభాలు లేకుండా ఎన్నికలు జరిగితే సమర్థవంతమైన నాయకులు ప్రజల ఓటు ద్వారా గెలిచి తర్వాత ఐదు సంవత్సరాలు ప్రజా సంక్షేమం అభివృద్ధి అయిన పూర్తిస్థాయిలో జరుగుతుందని, ఇలాంటి ఎన్నికలు ఇబ్బందులు రాకుండా దేశ మొత్తం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని, ఆర్థిక మరియు పరిపాలన భారం తగ్గి ప్రభుత్వ అధికారులు సైతం పనుల మీద దృష్టి పెట్టడానికి సమయం ఉంటుందని, అదేవిధంగా ఎన్నికల వలన సుమారు లక్ష 35 వేల కోట్ల రూపాయల ధనం ఆదావుతుందని, ఇది ఒక చిన్నపాటి రాష్ట్ర బడ్జెట్ తో సమానమని అన్నారు. కావున దీని వలన అనేక ప్రయోజనాలు ఉంటాయి కాబట్టి మనమందరం ఒకే దేశం ఒకే ఎన్నికలను స్వాగతించి మండల, బూత్ స్థాయిలో విస్తృత ప్రచారం చేసి పార్టీలకు అతీతంగా యువకులు, మేధావులను భాగస్వామ్యం చేసి వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఇది ఒక మంచి కార్యక్రమం అని ప్రజలందరికీ వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ కృష్ణకరరావు, మండల ఇంచార్జ రవీంద్రచారి, మండల కన్వీనర్ నాగేశ్వరరావు, శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జవహర్ లాల్, స్వరూప, సీనియర్ నాయకులు యాదగిరి, తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతోష్, బూత్ అధ్యక్షులు కృష్ణమూర్తి, కుమారస్వామి, నాగరాజు, గిరిబాబు, విక్రాంత్, సాంబయ్య, కొమురయ్య, రవి, శ్రీనివాస్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకుశిక్షణ కార్యక్రమం

*భీమదేవరపల్లి మార్చి 22 ప్రభాతవార్త:*

భరతమాత మండల సమైక్య మహిళలకు మండల అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం రోజున మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో టి ఓ టి పులి సరళ ఏపిఎం దేవానంద్ హాజరై ఈ సందర్భంగా వారు మానవ అక్రమ రవాణా పై లైంగిక వ్యాపారం చేస్తున్న అంశాల మీద వివో లకు మరియు వివో అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయిబాబు అంగన్వాడి సూపర్వైజర్స్ సీసీలు కర్ణాకర్ సదానందం సతీష్ నాగమణి మండల సమైక్య సిబ్బంది నాగరాజు సంధ్యారాణి అన్ని గ్రామాల వివోఏలు అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయ యాంత్రీకరణకు చేయూత

- 50శాతం రాయితీతో మహిళా రైతులకు వ్యవసాయ పరికరాలు
- జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్

*జనగామటౌన్, మార్చి 22 ప్రభాతవార్త :* వ్యవసాయ యాంత్రీకరణకు చేయూతనందిస్తూ మహిళా రైతులకు 50శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలు అందచేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈసందర్భంగా బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, విత్తనాలు నాటే మిషన్లు, కేజీ వీల్స్, కలుపు తీసే యంత్రాలు, గడ్డికట్టె యంత్రాలు, డ్రోన్లు,ట్రాక్టర్లు, నాగలి,పవర్ టిల్లర్ పరికరాలు మంజూరయ్యాయని తెలిపారు. ఎంపిక చేసిన రైతులు సంబంధిత కంపెనీలకు రాయితీ పోను మిగతా డబ్బులు డీడీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ ఉప ప్రణాళిక పథకం (ఎస్ఎంఎఎం) కింద రైతులకు వ్యవసాయ పరికరాలను ఇవ్వనున్నామన్నారు. ప్రతి జిల్లాకు వివిధ రకాల పరికరాలను ఇచ్చేందుకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. 2024-25లోనే ఈ పథకాన్ని అమలు చేయాలని ఆదేశాలిచ్చారు. వారం, పది రోజుల్లోనే దరఖాస్తులు తీసుకోవడంతో పాటు లబ్దిదారుల ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. లబ్దిదారుల నుంచి సంబంధిత కంపెనీలకు డీడీలు కట్టించి వ్యవసాయ పరికరములు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. జనగాం జిల్లాకి 289 యూనిట్లు 69.89లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు.ప్రస్తుతం మహిళా రైతులకే వీటిని ఇవ్వాలని సూచించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు వారం రోజుల గడువు మాత్రమే ఉందని, నేటి నుంచి దరఖాస్తు లను స్వీకరించనున్నారన్నారు.

- వ్యవసాయ పరికరాలు..:

బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, విత్తనాలు నాటే మిషన్లు, కేజీ వీల్స్, కలుపు తీసే యంత్రాలు, గడ్డికట్టె యంత్రాలు, డ్రోన్లనేటి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మండల వ్యవసాయాధికారులకు సూచించామని తెలిపారు. ఏఈవోలు, ఏవోలకు ఎడిఎలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని, ఈనెల 25లోపు ధరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని, పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## "పది" పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 99.94శాతం హాజరు

- జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్

*జనగామటౌన్, మార్చి 22 ప్రభాతవార్త :*



జిల్లా వ్యాప్తంగా రెండవ రోజు శనివారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంతవాతావరణంలో ప్రారంభమైనాయని జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్ తెలిపారు. జిల్లా మొత్తం 41పరీక్షా కేంద్రాలలో జరిగిన ద్వితీయ భాషా (హిందీ) పరీక్షలో జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6202మంది విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 6198మంది (99.94శాతం) విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పదవ తరగతి పరీక్షాకేంద్రాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ఉన్నత పాఠశాల, అలాగే సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షాకేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్ కొడకండ్ల, పాలకుర్తిలోని పరీక్షాకేంద్రాలను సందర్శించగా, జనగామ ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ టి.రవికుమార్ జనగామలోని పరీక్షాకేంద్రాలను సందర్శించారు. అదేవిధంగా ప్రత్యేక తనిఖీ బృందాలు జిల్లాలోని 12పరీక్షాకేంద్రాలను సందర్శించి తనిఖీలు చేసినట్లు తెలిపారు. మొత్తం 21పరీక్షాకేంద్రాలను ఆయా విభాగాలకు చెందిన తనిఖీబృందం పరీక్షాకేంద్రాలను సందర్శించినట్లు డీఈవో రమేష్ తెలిపారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధికి దరఖాస్తుల ఆహ్వానం

*జనగామటౌన్, మార్చి 22 ప్రభాతవార్త :* అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ప్రభుత్వం ఉన్నత చదువులకై షెడ్యూలు కులాల విద్యార్థుల ఆర్థిక సహాయం కొరకు మే 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ బి.విక్రమ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు ఏదైనా నాలుగు సంవత్సరాల డిగ్రీ చదివినా లేక చివరి సంవత్సరం చదువుతున్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్లేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు జీఎంఏటి, జీఆర్ఇ, ఇంగ్లీష్ ప్రొఫిసియన్సీ టెస్ట్ పాస్ అయి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం రూ.5లక్షల లోపు కలిగి ఉండాలన్నారు.అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు" హెచ్‌టీటీపీ://తెలంగాణపాస్.సిజిజి.జీవోవి.ఇన్ " వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## జగదీష్‌ను పరామర్శించిన బీసీ కమిషన్ మెంబర్

*రఘునాథపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :* రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తండ్రి మృతి చెందగా శనివారం బీసీ కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మీ గౌడ్ లింగాల జగదీష్ చందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, లొక్కుంట్ల ప్రవీణ్, చిలువేరు అభిగౌడ్, మాజీ ఎంపీటీసీ రచ్చ సోమానాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ పనులు నిలిపివేయాలి

- ఏడిఈ ని అడ్డుకున్న మాదారం గ్రామస్తులు

*రఘునాథపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :*



విద్యుత్ ఏడిఈని రఘునాథపల్లి మండలంలోని మాదారం గ్రామస్తులు విద్యుత్ లైన్ పనులు నిలిపివేయాలని శనివారం అడ్డుకున్నారు. సంఘటనకు సంబంధించిన వివరాలు మాదారం గ్రామం సరిహద్దులో గల అనంతరాయి గుట్టవద్ద ఉన్న ఒక ప్రైవేటు క్రషర్‌కు 11కేవీ ద్వారా నూతన విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి విద్యుత్ అధికారులు పూనుకున్నారు. దీంతో మాదారం గ్రామస్తులు రైతులు అందరు కలిసి విద్యుత్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులు అడ్డుకున్నారు. ఇప్పటికే ఆ క్రషర్ వలన మా పంట పొలాలు ఇండ్లు బోరు బావులు ఎండిపోయాయని, అక్కడ క్రషర్ నడపకూడదని వారు ఈసందర్భంగా హెచ్చరించారు. మాదారం గ్రామం నుండి గాని మా గ్రామ శివారు ప్రాంతాల నుండి ఎట్టి పరిస్థితులలో కూడా క్రషర్‌కు కరెంటు పోల్లు నాటవద్దు అని విద్యుత్ అధికారులు, సిబ్బందికి గ్రామస్తులు తెలియచేశారు. క్రషర్‌తోమాకు మా గ్రామానికి ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, క్రషర్ వలన పంటలు దెబ్బతింటున్నాయని, ఇండ్లు దెబ్బతిని కూలిపోతున్నాయన్నారు. అలాగే బోరు బావులు కూడుకపోతున్నాయని, మాదారం గ్రామంలో గవర్నమెంట్ స్కూలు బడికి వెళ్లాలంటే చిన్నపిల్లలు బ్లాస్టింగ్‌లకు భయపడుతున్నారన్నారు. క్రషర్‌తో ఏర్పడే దుమ్ము ధూళితో చాలామంది ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని వారు తమ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మాదారం గ్రామస్తులు హెచ్చరించారు.

## డిసిసి అధ్యక్షులు కొమ్మురి పరామర్శించిన రాంబాబు

*రఘునాథపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :*



జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తల్లి దశదిన కర్మలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు మద్దూర్ మండలంలోని నరసాయపల్లి గ్రామంలో పాల్గొని చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కొమ్మురిప్రతాప్‌రెడ్డిని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ బంథ కుమార్, జిల్లా నాయకులు గొరిగ రవి, మినుముల ముల వెంకట్ రెడ్డి, ప్రభాకర్, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై ధర్నాను జయప్రదం చేయాలి

*బచ్చన్నపేట, మార్చి 22 ప్రభాతవార్త :*



గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించి స్థానిక సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు అందజేసి ఈనెల 27న . నిర్వహించేటువంటి తహసీల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మినారాపురం ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన మండలకమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. గ్రామాల్లో రేషన్ కార్డులు లేక పెన్షన్లు రాక ఇండ్లు లేక ఒక కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి దాపురించిందన్నారు. రైతులకు రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక సమస్యలైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ వేసవికాలంలో తాగునీటి ఇబ్బంది ఏర్పడిందన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువు కుంటలు నింపకపోవడంతో రైతుల వరి పొలాలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఇప్పటికైనా దేవదుల ద్వారా చెరువు కుంటల నింపాలని రైతులను ఆదుకోవాలని కోరారు స్థానిక సంస్థలపై గ్రామాల్లో పార్టీ బృందాలు సర్వేలు నిర్వహించి వచ్చిన ప్రజా సమస్యలపై ఈనెల 27న తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్ సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాములు, తాడెం రాములు, అన్న బోయిన రాజు, మన్నె లక్ష్మి కల్పన, గోల్కొండ ఈదమ్మ, ఇంజ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న హన్మకొండలో జాబ్‌మేళా

*జనగామటౌన్, మార్చి 22 ప్రభాతవార్త :* ఉమ్మడి వరంగల్ జిల్లా ఏటూరునాగారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను ఏప్రిల్ 4(శుక్రవారం) ఉదయం 10గంటలకు హన్మకొండలోని గిరిజన భవన్‌లో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ ఐటీఐ, డిప్లమో, బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ, డీ-ఫార్మసీ, ఏఎన్ఎం, జీఎన్ఎం యంబీఏ, యంసీఏ, బీటెక్ చదివి ఉండవలెనని తెలిపారు. ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడెటా, విద్యార్హత జిరాక్స్ కాపీలతో ఏప్రిల్ 4వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటలు హన్మకొండలోగల గిరిజన భవన్‌లో జరుగు జాబ్‌మేళాకు హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# వ్యవసాయ రంగానికి సరైన బడ్జెట్ లేకపోవడం శోచనీయం

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త

వ్యవసాయ రంగానికి సరైన బడ్జెట్ లేకపోవడం శోచనీయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మార్కెటింగ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖ ద్వారా పెద్ది మాట్లాడుతూ ఈ సంవత్సరం(25-26) బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి మీ ప్రభుత్వం కేటాయించిన నిధులు పూర్తిగా నిరాశ జనకంగా ఉన్నవి, ఎన్నికలకు ముందు మీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతులకు ఇచ్చిన హామీలకు ఈ బడ్జెట్లో మీ ప్రభుత్వం కేటాయించిన నిధులకు ఎలాంటి సమతుల్యాత లేదు. వ్యవసాయ అనుబంధ రంగాలకు వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులను, వ్యవసాయ యాంత్రీకరణను పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లుగా స్పష్టంగా కనబడుతుందన్నారు. రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొద్ది మంది రైతులకు కొంత మేరకు మాత్రమే రుణమాఫీ చేసింది. ఈ బడ్జెట్‌లో రైతు రుణమాఫీకి ఒక్క రూపాయి కూటా కేటాయించలేదు. వరంగల్ జిల్లాలో ఉన్న రైతులకు 40 శాతానికి మించి కాలేదు. ఇంకా 60 శాతం మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయించి వంద శాతం రుణమాఫీ చేస్తారని అనుకున్నాం కానీ ఈ బడ్జెట్‌ను చూసినట్లయితే రుణమాఫీ కథ ముగిసినట్లుగానే కనబడుతుంది. రెండు లక్షల పైబడిన రైతులు బయట ఫైనాన్స్‌లల్లో బంగారాన్ని కుదువబెట్టి, ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి బ్యాంకులో కట్టి రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. వారికి ఈ బడ్జెట్ నిరాశపరిచింది. వ్యవసాయ కూలీలకు మొండి చేయి చూపిన ప్రభుత్వం



ఇందిరమ్మ ఆతీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది అనేక ఆంక్షలు విధించి వ్యవసాయ కూలీల ఎంపికలో మోసి చేసిందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ఇస్తామని చెప్పి ఎన్నికల హామి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వడ్లకు మాత్రమే బోనస్ కింద డబ్బులు చెల్లించారన్నారు. అది కూడా పూర్తిస్థాయిలో రైతులకు అందలేదన్నారు. హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్, ఆయిల్ ఫామ్‌కు ప్రోత్సాహం కరువైందన్నారు. హార్టికల్చర్ యూనివర్సిటీ కేంద్రానికి కేవలం స్వల్పకాలికంగానే నిధులు కేటాయించడం జరిగిందని, జీతాలు, నిర్వాహణకు మాత్రమే ఈ నిధులు సరిపోతాయని, గత ప్రభుత్వంలో కొత్తగా మంజూరైన హార్టికల్చర్ రిసెర్చ్ కేంద్రాలకు ఈ ప్రభుత్వము పట్టించుకోవడం లేదన్నారు.

# నర్సంపేట వార్త

## రాజీవ్‌యువ వికాసం సద్వినియోగపరుచుకోవాలి

నల్లబెల్లి, మార్చి 22, ప్రభాతార్త



నేటి యువత నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పన అందించాలని దృఢ సంకల్పంతో ఈ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిందని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత ఐదు లక్షల మందికి అవకాశం కల్పించే విధంగా రూ.ఆరువేల కోట్ల రూపాయల రుణాలను 60 శాతం నుండి 80 శాతం వరకు రాయితీతో ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఒక్కొక్క లబ్ధిదారుడికి నాలుగు లక్షలు అందించబడుతాయని దీని కోసం ఏప్రిల్ నెల ఐదో తేది వరకు దరఖాస్తు స్వీకరించిన అనంతరం ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు సంబంధజత అధికారులు పరిశీలన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులకు జూన్ రెండో తేది నేరుగా ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కులము, ఆదాయ దృవీకరణ పత్రాలతో పాటు పాస్ ఫోటో ఆధార్ కార్డు పాన్ కార్డు రేషన్ కార్డు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, ఉపాధ్యక్షులు మాలోతు మోహన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్, వేముల సంపత్‌రెడ్డి, మధు, నాయకులు బత్తిని మల్లయ్య కూడూరి రాయబోస్, రవీంద్రరావు, బొట్ల మొగిళి, ప్రభాకర్‌రావు, గణేష్, వడ్డూరి లక్ష్మణాచారి, కందగట్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో మార్పులు చేయాలి

నల్లబెల్లి, మార్చి 22, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వము యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకమును స్వాగతిస్తున్నామని ఈ పథకం అర్హత విషయాలు కొన్ని చాలా మందికి ఇబ్బందికరంగా ఉన్నాయని వాటిని మార్పులు చేయాల్సిన అవసరం ఉందని బిజెని నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకంలో ఇబ్బంది లేకుండా మార్పులు చేసి అమలు చేయాలని ఆయన కోరారు. ఈ పథకానికి తెల్లరేషన్ కార్డును పరిగణలోకి తీసుకున్నారని రాష్ట్రంలో అనేక మంది నిరుపేదలకు తెల్లరేషన్ కార్డులు వేని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా తెల్లరేషన్ కార్డులు ఇంత వరకు అర్హులకు జారీ చేయకపోవడం బాధాకరమని ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టి దాటవేసే దోరణితో మాత్రమే ప్రచారం చేసుకోవడం విడ్డూరం అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ పథకాన్ని అనేక మార్పులు చేసి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 18 నుండి 35



సంవత్సరాల లోపు ఉన్న వారే దరఖాస్తు చేసుకోవాలని అనే నిబంధన పెట్టడం సైదం సరికాదన్నారు. కనీస వయసు 45 సంవత్సరాల వరకు ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ పథకాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వారే అర్హులు అంటూ(ఓసీ) అగ్రవర్ణాలలో నిరుపేద నిరుద్యోగులు ఉన్నారని వీరిని సైతం పథకాల్లో చేర్చి అర్హులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమల్లో ఉండడం చేత రాజీవ్ వికాసం పథకంలో ఓసీ నిరుపేదలను చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎందుకు అగ్రవర్ణాలలోని నిరుపేదలను అనర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ అంశాలను గుర్తించి రేషన్ కార్డులు లేని వారికి 45 సంవత్సరాల వరకు ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ పథకాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వారే అర్హులు అంటూ(ఓసీ) అగ్రవర్ణాలలో నిరుపేద నిరుద్యోగులు ఉన్నారని వీరిని సైతం ఈ పథకాల్లో చేర్చి అర్హులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమల్లో ఉండడం చేత రాజీవ్ వికాసం పథకంలో ఓసీ నిరుపేదలను చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎందుకు అగ్రవర్ణాలలోని నిరుపేదలను అనర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ అంశాలను గుర్తించి రేషన్ కార్డులు లేని వారిని 45 సంవత్సరాల వయసు వరకు ఓసీ వారికి కూడా అవకాశం ఇచ్చే విధంగా మార్పులు చేయాలని వినయ్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త

రంజాన్ పర్వదినం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌కు చెందిన టిజిఎఫ్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ముస్లిమ్‌ముద్దీన్ అహ్మద్ డివిజన్ అధ్యక్షుడు షేక్ జావిద్ మజీదే మహ్మదీయ కమిటి అధ్యక్షుడు మహ్మద్ అయూం అధ్వర్యంలో శనివారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. స్థానిక ముస్లిం సోదారులతో పాటు పలువురికి వారు పండ్లు, స్వీట్లు అందించారు. ముందుగా మజీద్‌లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని అన్నారు. అటు దైవ భక్తితో పాటు ఆరోగ్య పరంగా ఎంతో మంచిదన్నారు. భక్తి భావాన్ని పెంచుకోవాలన్నారు. ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, స్థానికులు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, నన్నెబోయిన రమేష్‌యాదవ్, సుంకరి సాంబయ్య, ననుమాస కర్ణాకర్, ఎండి రఫి, ఎడ్ల మల్లయ్య, బషీర్, వలీ, కయ్యూం, వసీం, అక్రమ్, వహీద్, పాష, అంకూస్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులకు దారాదత్తం చేస్తే ఊరుకునేది లేదు

## -ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన భూపోరాట కమిటి

నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త

పట్టణంలోని మహబూబాబాద్ 121వ సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని అధికార పార్టీ నాయకులు ఆక్రమణకు గురిచేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరామని అట్టి భూమిని ఆక్రమణ దారులకు దారాదత్తం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని భూ పోరాట కమిటి గౌరవ అధ్యక్షులు గణిపాక సంజీవ, అద్యక్షులు మంద ప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం అందించారు. 15 సంవత్సరాల క్రితం ఇదే భూమిలో గుడిసెలు వేసినప్పుడు ప్రభుత్వం 22మంది దళితులపై కేసులు పెట్టగా 7 సంవత్సరాలు కోర్టుల చుట్టు తిరిగి ఆర్థికంగా నష్టపోయామని ఇట్టి భూమిని



పేదలమైన దళితులకు పట్టాలు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. ఇట్టి భూమిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి, ఓ అధికార పార్టీ నాయకుడి అండతో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఇట్టి విషయమై స్థానిక అధికారులకు చెప్పినప్పటికి నిర్మాణం పనులు ఆగక పోవడంతో ఇందుకు నిరసనగా పెట్రోల్ బాటిల్లతో వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలుపగా హామి ఇచ్చినప్పటికి అట్టి స్థలంలో నిర్మాణానికి సంబందించిన మెటీరియల్ అలాగే ఉందని అన్నారు. అధికారులు తనకు న్యాయం చేస్తారనే నమ్మకం లేదని ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి అట్టి భూమిని స్వాధీనం చేసుకొని హద్దులు పాతాలని ఒక వేళ దళితులకు ఇవ్వకపోయినా అంబేద్కర్ భవనాన్ని నిర్మాంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కాలనీ కుల పెద్దలు మాదాసి సదానందం, మంద ప్రభాకర్, వేల్పుకొండ రాజు, బొచ్చు వరమ్మ, గొర్రె శాంతిబాబు, బోడ సంజీవ, కొమ్ముల నవీన్, మంద ప్రసాద్, ఈదుల స్వామి, గణిపాక రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం పైరవీలకు పరిమితమాయే

**కార్మిక సమస్యలపై నిత్యం పోరాడేది ఏఐటీయూసీ సంఘమే**

**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్**

*భూపాలపల్లి, మార్చి 22, ప్రభాతవార్త*



గత గుర్తింపు సంఘం గా ఉన్న టీబీజీకేఎస్ కేవలం పైరవీలకు మాత్రమే పరిమితమయ్యారని, కార్మిక సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలో కే టి కే 1 ఇంక్లైన్ లో ఫిట్ కార్యదర్శి ఎ. సదయ్య ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్ట్రక్చర్ మీటింగ్ లో జరిగిన అంశాలను కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ కార్మిక సమస్యలపై ఒక స్ట్రక్చర్ మీటింగ్ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. కేవలం రాజకీయాలతో వారి పైరవీలకు మాత్రమే పరిమితం అయ్యారని అన్నారు. ఇటీవల జరిగిన సింగరేణి సి అండ్ ఎండి ఆధ్వర్యంలో స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ లో పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్, మారుపేరులకు సంబంధించిన విషయాలను స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించడం జరిగిందన్నారు. సింగరేణి కి కొత్త గనులకు రాకుంటే మనుగడ ప్రమాదం అని నూతన గనుల సంబంధించిన విషయాలను, కార్మిక సోదరుల చిరకాల కోరిక సొంటి పథకం, కార్పొరేట్ హాస్పిటల్స్ సింగరేణి సంస్థ నిర్వహించాలని, డిస్మిస్ కార్మికులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని, కార్మికులకు సంబంధించిన 14 డిమాండ్లను సి అండ్ ఎండి ముందు చర్చించి వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలిపారు. స్ట్రక్చర్ మీటింగులో జరిగిన సమస్యలపై సీ అండ్ ఎండి సానుకూలంగా స్పందించారని త్వరలోనే అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గత పది సంవత్సరాలలో గుర్తింపు సంఘం ఒక్క స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించలేదని, కార్మికుల కోసం అనునిత్యం పోరాడీ సమస్యలను పరిష్కరించి హక్కులను కాపాడే ఏకైక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మాత్రమేనని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి.శ్రీనివాస్, గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, ఎండి ఆసిఫ్ పాష, ఆర్గనైజింగ్ సెక్రటరి లు బి కొమరయ్య, జి. ఐలయ్య, రాజయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సంతోష్, నరేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎండి హైమద్ ఖాన్, షిఫ్ట్ ఇన్చార్జులు, మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, గుడి కమిటీ చైర్మన్ నరసయ్య, క్యాంటీన్ కమిటీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు, కార్మిక సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో పాలాభిషేకం

*భూపాలపల్లి, మార్చి 22, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని గనులు డిపార్ట్మెంట్ ల వద్ద శనివారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి.మధుకర్ రెడ్డి అధ్యక్షతన, కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ జనరల్ ఎలక్షన్స్ ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిష్టాత్మకమైన బిసి బిల్లు మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు గాను, రేవంత్ రెడ్డి (తెలంగాణ ముఖ్యమంత్రి), ఉపముఖ్యమంత్రి, మంత్రివర్యులకు మరియు పిసిసి అధ్యక్షులకు, భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావుకు కృతజ్ఞతగా, అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్ల పైన పాలాభిషేకం చేశారు. కేంద్ర కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు, అన్ని గనుల పిట్ సెక్రటరీలు మరియు అన్ని గనుల పిట్ నాయకులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఐఎన్టియుసి కార్మిక సంఘాలను కార్మిక వర్గం బహిష్కరించండి

*భూపాలపల్లి, మార్చి 22, ప్రభాతవార్త*


తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ బడా పెట్టుబడి దారులకు కాంట్రాక్టర్లకు తొత్తులుగా వ్యవహరిస్తూ సింగరేణి మనుగడను ప్రశ్నార్థంగా మారుస్తున్న ఏఐటీయూసీ ఐఎన్టియుసి కార్మిక సంఘాలను బహిష్కరించాలని గట్టయ్య అన్నారు. ప్రైవేటీకరణకు మా సంఘాలు వ్యతిరేకిస్తున్నాం అంటూనే మరోవైపు సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి యాజమాన్యం పాల్గొనాలని ఆయా సంఘాల నాయకులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు వినతి పత్రం సమర్పించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. బొగ్గు బ్లాకుల వేలానికి విరుద్ధమని సింగరేణి ఎన్నికలకు ముందు ప్రకటించిన గుర్తింపు ప్రాతినిధ్య నాయకులు నేడు మాట మార్చడంలో మర్మమేమిటి అని ప్రశ్నించారు. సింగరేణి కంపెనీ రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ ల వేలంపాటలో పాల్గొంటే గుజరాతీయులైన ప్రైమ్ మినిస్టర్ నరేంద్ర మోడీ పెంచి పోషిస్తున్న బడా పెట్టుబడిదారులైన ఆదాని అంబానీ వివిధ బహుళ జాతి కంపెనీల మీద తట్టుకోగలమా కార్మికులారా ఆలోచించాలని కోరారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కార్మిక సంఘాల నాయకులను గనుల పైన నిలదీయాలని, సింగరేణి పరిరక్షణ కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న కార్మిక సంఘాల ఐక్యవేదికను కార్మిక వర్గం ఆదరించాలని మేము చేయబోయే పోరాటాలలో భాగస్వాములు కావాలని గట్టయ్య కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుటి ఎస్ యు ఎస్ నాయకులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, శ్రీధర్, రాళ్ల బండి బాబు, జయశంకర్, ఎండి సాజిత్, కే నరసింహారెడ్డి, సుదర్శన్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.




## ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ని సద్వినియోగం చేసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలుఎల్ విజయలక్ష్మి**

*గణపురం మార్చి 22 ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్( స్థానిక సంస్థలు)ఎల్ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని చెల్పూరు గ్రామపంచాయతీ లో శనివారం ఎల్ఆర్ఎస్ పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించిందని ఎల్ఆర్ఎస్ కట్టే ఫీజుపై 25!! రాయితీని ప్రకటించింది అన్నారు. ప్రజలందరూ ఎల్ఆర్ఎస్ కట్టి తమ భూములను క్రమబద్ధీకరించుకోవాలని ఆమె కోరారు. ఎవరికైనా ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సంప్రదించాలన్నారు. ఎల్ ఆర్ఎస్ కట్టడం వల్ల భవిష్యత్తులో బిల్డింగ్ పర్మిషన్లు సులభంగా తీసుకోవచ్చు అన్నారు. మార్చి 31 వరకు మాత్రమే 25!! రాయితీ అవకాశం ఉందని కావున ప్రజలందరూ గమనించాలన్నారు. డిఆర్డిఓ నరేష్, ఎంపీడీవో భాస్కర్, టీపిఓ సునీల్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

*భూపాలపల్లి, మార్చి22, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో శనివారం పట్టణంలోని ఇల్లందు క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా మాలతి ఎల్వి సూర్యనారాయణ, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు హాజరు కాగా భూపాలపల్లి సేవా అద్యక్షురాలు సునీత రాజేశ్వర్‌రెడ్డి అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళ ఇంట్లో కూర్చోకుండా ఏదో ఒకటి సాధించాలనే ప్రయత్నం చేయాలన్నారు. ప్రయత్న లోపం లేకుండా ఒక అడుగు ముందుకు వేస్తే అదే వారిని వారి యొక్క లక్ష్యం వైపు నడిపిస్తుందని అన్నారు. మహిళ పాత్ర చాలా ఉన్నతమైనదని, కుటుంబం పట్ల ఎంతో భాధ్యతగా తన జీవితాన్ని అంకితం చేస్తుందని సేవా అద్యక్షురాలు అన్నారు. తదుపరి లేడీస్ క్లబ్ మహిళలు, సేవా మహిళలు సాంస్కృతిక నృత్యాలు చేసి అలరించగా తదుపరి వారికి బహుమతులను అందజేశారు. సేవా కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

## మోతాదుకు మించి ఓసీ2 బ్లాస్టింగ్ .?

**500 మీటర్ల దూరంలో ఉన్న ఇళ్లపై పడ్డ బండ రాళ్లు**

**అదృష్టవశాత్తు తప్పిన ప్రమాదం**

**ఘటన స్థలాన్నీ పరిశీలించిన సింగరేణి అధికారులు**

*భూపాలపల్లి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త :*



సింగరేణి ఏరియా పరిధిలోని ఓసి2లో మోతాదుకు మించి బ్లాస్టింగ్ చేపట్టారు. దీంతో ఓపెన్ కాస్ట్ 2 గని లో బ్లాస్టింగ్ జరిగిన కొద్దీ క్షణాల్లో బౌతు రవీందర్, జడల రాజకుమార్, గార్ల ఇంటి పై ఓపెన్ కాస్ట్ లో బ్లాస్టింగ్ అయినా వెంటనే ఆచార్యకరమైనటువంటి శబ్దాలతో ఇంటి గూన పెంకుల పైన, చిన్నపిల్లలు ఆడుకుంటున్న గుడి ఆవరణలో, ఇంటి పక్కన బ్లాస్టింగ్ అయినా బండలు పడడం జరిగినది, ఇప్పటికీ గ్రామంపై బండలు పడడం ఐదవ సారి అయినప్పటికీ పట్టించుకునే నాధుడే లేదని అన్నారు మా గ్రామానికి సంబంధించి నష్టపరిహారం కట్టి ఇవ్వడం లేదని మా గ్రామాన్ని తరలించడం లేదని గ్రామస్తులు రంధి పెట్టుకున్నారు. ప్రాణాలు పోతే గానీ పట్టించుకోరా..? ఏదో ఒక రోజు ఇలాంటి బండలు తగిలి చనిపోతే గాని అధికారులు పట్టించుకోరేమో అని ఆవేదన వ్యక్తం చేశారు. బండ తగిలి ఎవరికైనా ఏమైనా జరిగితే ఏంటి అని అడిగితే ఓసి2 ప్రాజెక్ట్ ఆఫీసర్ గారు తనతో వచ్చిన ఆఫీసర్లు గతంలో జడల లింగయ్య చనిపోతే నష్టపరిహారం చెల్లించలేదా అని మాట్లాడంతో వాగ్వివాదం జరిగింది. మా ఊరిని తరలించాలి.. మా వూరికి నష్ట పరిహారం చెల్లించి అతి తొందరగా విలేజ్ తరలించి బ్లాస్టింగ్ మా ప్రాంతానికి దూరంగా చేయకుంటే ని అడ్డుకుంటామని డిమాండ్ చేసారు.. ప్రతి ఇంటికి ఒక గవర్నమెంట్ ఉద్యోగం ప్రతి ఒక్కరికి 1200000 రూపాయలు ప్యాకేజి.మున్సిపాలిటీ ధర ప్రకారం ఒక గజానికి 10000 రూపాయలు కట్టించాలని డిమాండ్ చేశారు.

## పదోన్నతి అధికారికి సన్మానం

*భూపాలపల్లి, మార్చి22, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని మేనేజర్ ఎం తిరుపతి పదోన్నతి పొందిన సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ వేల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన నాయకులు ఘనంగా సన్మానించారు. కేటికే 1వ గని మేనేజర్ తిరుపతి అంచెలంచెలుగా డిజిఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా అసోసియేషన్ బ్రాంచీ ఉపాద్యక్షులు గడిపే చక్రపాణి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ కొచ్చేర్ల రవికుమార్, ఫిట్ సెక్రటరీ సోతుకు సమ్మయ్య, నాయకులు సుద్దాల సతీష్, సాంబయ్య, వినోద్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

మహబూబాబాద్ వార్త



# సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా వైద్య సేవలు

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్**

<u>మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి22,ప్రభాతవార్త:</u>

సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా హెచ్ఐవి, సుఖ వ్యాదులకు సంబందించి అన్ని సేవలు ఒకేచోట ఉచితంగా లభిస్తాయని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ తెలిపారు. శనివారం స్థానిక ఐఎంఎ హాల్లో అడ్వకేసి, శానిటైజేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్యాన్సర్లు ఎక్కువగా వస్తున్నాయని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. సంపూర్ణ సురక్ష కేంద్రంలో




ఇతర వైద్య సేవలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఎయిడ్స్ కంట్రోల్ ప్రొగ్రాం అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో అంగన్వాడి సెంటర్ల ద్వారా మహిళలకు, విద్యార్థినిలకు, గర్భిణీలకు, బాలింతలకు ఎయిడ్స్ సుఖ, లైంగిక వ్యాదుల పట్ల నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రాల ద్వారా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని ఇలాగే సేవలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్, సిడబ్ల్యూసి మెంబర్ పరికిపండ్ల అశోక్, సిఎస్‌వో సారయ్య, సిడిపివోలు, సూపర్‌వైజర్లు, డిసిపియు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సఖి సిబ్బంది, ఉమెన్స్‌హబ్, ల్యాబ్ టెక్నిషియన్‌లు, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజిఎస్ పనుల లక్ష్యాన్ని పూర్తిచేయాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో**

<u>మహబూబాబాద్ బ్యూరో,మార్చి22,ప్రభాతవార్త:</u>



జాతీయ ఉపాధిహామి పనుల లక్ష్యాన్ని పూర్తిచేయుటకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ తెలిపారు. శనివారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ కూలీల సంఖ్య పెంచి వందరోజుల పనిదినాలు కల్పించాలన్నారు. ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా ఉదయం 11గంటల లోపు పనులు పూర్తిచేయాలన్నారు. కూలీలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మార్చి 31ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ప్రభుత్వం సూచించిన నిబందనల ప్రకారం గ్రామపంచాయతీ, మున్సిపాలిటిల పరిధిలో ఇంటి పన్నులు 100శాతం వసూలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అంతర్గత రోడ్లు, అభివృద్ధి పనులను పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.25శాతం సబ్సిడి కల్పించి ఫీజు చెల్లించిన వారికి ప్రొసిడింగ్ కాపిలు మంజూరు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డివో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, డిపిఓ హరిప్రసాద్, పంచాయతీరాజ్ ఈఈ విద్యాసాగర్, డిఎల్‌పిఓలు పుల్లారావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు కళ్లాద్దాల పంపిణీ


<u>మహబూబాబాద్ టౌన్,మార్చి22,ప్రభాతవార్త:</u>



జిల్లాకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఆర్‌బిఎస్‌కె వైద్యాధికారి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో 400మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయడంతో అందులో 16మందికి దృష్టిలోపం ఉందని గుర్తించి వారికి కళ్లాద్దాలు పంపిణీ చేశారు. మిగిలిన వారికి త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాద్యాయులు గిరిజ, శ్రీవాణి, ఫార్మాసిస్ట్ లక్ష్మి, ఏఎన్ఎం లావణ్య, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

<u>కురవి,మార్చి22,ప్రభాతవార్త:</u>



ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పాఠశాలలో భూగర్భ జలాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిలాఋ్ల వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి నర్సింహస్వామి మాట్లాడుతూ నీటి వృదాను అరికట్టాలని, ఇంకుడుగుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుం దన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేకనం, వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. జిల్లా భూగర్భ జలశాఖ అధికారి సురేష్, తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంపిడివో వీరబాబు, శ్రీనివాస్, స్నేహ, చేతన్, మురళి, పాఠశాల బృందం పాల్గొన్నారు.

## అనీమియా వ్యాది పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**-డాక్టర్ గుగులోతు రవి**

<u>మరిపెడ,మార్చి22,ప్రభాతవార్త:</u>



అనీమియా వ్యాది సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శనివారం పిహెచ్‌సిలో వైద్యసిబ్బందికి నేషనల్ సికిల్‌సెల్ అనీమియా ఎలిమేషన్ మిషన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికిల్‌సెల్ వ్యాది, సికిల్‌సెల్ అనీమియా అనేది ఒక వంశానుగత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్రరక్తకణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని, ఈ కణాలు రక్తనాళాలు గుండని ఆకారంలో ఉంటాయని ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును సరఫరా చేస్తుంటాయని తెలిపారు. కొంతమందిలో జన్యుసంబంద మార్పుల వల్ల ఎర్రరక్త కణాలు కొడవలి ఆకారంలోకి మార్పుచెందుతాయన్నారు. వివాహం చేసుకున్న దంపతులిద్దరికి ఇటువంటి లక్షణాలు ఉన్నట్లైతే వారికి పుట్టే పిల్లలు రక్తకణంలోని రెండు జన్యువులు వంపు తిరిగి ఉంటాయన్నారు. వీటి జీవితకాలం 20నుండి 25రోజులు మాత్రమే ఉంటాయని సికిల్‌సెల్ రక్తకణాలు నశించిపోయేంత వేగంగా కొత్త ఎర్ర రక్తకణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాది ఉన్న వారు రక్తహీనతకు గురవుతారన్నారు. తగిన చికిత్స తీసుకోకపోతే తీవ్రమైన ఆరోగ్యసమస్యలతో బాధపడుతారని అన్నారు. రక్తహీనత దీర్ఘకాలం కామెర్లు ఉండడం, కీళ్లదగ్గర, చాతి దగ్గర, నడుము వద్ద తీవ్రమైన నొప్పులు ఉండుట చేత కాళ్లవాపు ఇన్‌ఫెక్షన్‌లు తరచూ వస్తుంటాయన్నారు. పెరుగుదలలో జాప్యం రావోచ్చుని, దృష్టి సమస్యలు కూడా రావోచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సూపర్‌వైజర్‌లు ఆచార్యులు, లక్ష్మికుమారి, పద్మ, పల్లెదవాఖాన సిబ్బంది సిరి, ఝాన్సీ, ఉపేంద్ర, సరిత, తరణి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషిచేయాలి

<u>కురవి,మార్చి22,ప్రభాతవార్త:</u>

భగత్‌సింగ్ ఆశయసాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో భగత్‌సింగ్ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని ప్రతి ఒక్క విద్యార్ధిని భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల గణేష్, వీరన్న, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలి

**-షీ టీం ఎస్సై సునంద**

<u>మహబూబాబాద్ టౌన్,మార్చి22,ప్రభాతవార్త:</u>



నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని షీ టీం ఏస్సై సునంద తెలిపారు. జిల్లా ఎస్సి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు శనివారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మహిళా ఫార్మసి కళాశాలలో షీ టీం, భరోసా ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్‌టీజింగ్, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. అమ్మాయిలు సోషల్‌మీడియాలో తమ ఫోటోలు, వ్యక్తిగత వివరాలు అప్‌లోడ్ చేయవద్దన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి పిర్యాదు చేయాలన్నారు. సమస్య ఎదైనా తక్షణ సాయం కోసం డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడకుండా విద్యార్థులందరు చదువుపై దృష్టి పెట్టాలన్నారు. మహళలు ఎవరి నుండైనా ఇబ్బందులకు గురైతే షీ టీం వాట్సప్ నెంబర్ 8712656935 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినిలకు సమస్యలు ఎదురైతే వారి కాలేజి యాజమాన్యంతో గాని, షీ టీంతో గాని పంచుకోవాలని తద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే అదుపుచేయవచ్చన్నారు. విద్యార్థిని విద్యార్థులు టి సెఫ్ యాప్‌ను ఉపయోగించుకోవాలన్నారు. మహిళా ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపల్ ఎం.స్వప్నరెడ్డి, అద్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**-మరిపెడ వ్యవసాయ అధికారి వీరాసింగ్**

<u>మరిపెడ,మార్చి22,ప్రభాతవార్త:</u>



రాబోయే వానాకాల సీజన్ వరకు అన్ని ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ షాపుల యాజమానులు బిల్ బుక్కులు మెయింటెన్ చేయాలని, రైతులకు తప్పనిసరిగా బిల్ ఇవ్వాలని, నాన్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు ఇవ్వాలని లేనియెడల షాప్ లైసెన్స్ రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ హెచ్చరించారు. శనివారం మండలంలోని గిరిపురం రతైవేధికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడు దుకాణదారులు అందుబాటులో ఉండాలన్నారు. ఈపాస్ తప్పనిసరిగా తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. దుకాణాల్లో అధిక లాభార్జన కోసం కాలం చెల్లిన మందులు, నాసిరకం విత్తనాలు విక్రయిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాలం శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పల కృష్ణ, హరీష్, సురేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు తగ్గించాలి

<u>మరిపెడ,మార్చి22,ప్రభాతవార్త:</u>

మున్సిపాలిటి పరిధిలోని గృహాలకు ఇంటిపన్నులు తగ్గించాలని మున్సిపాలిటి పరిధిలోని ఇండ్ల బాధితులు తెలిపారు. శనివారం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దారు దొడ్డారపు సైదులుకు అందజేశారు. అనంతరం ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి మున్సిపాలిటి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటి అధికారుల నిర్లక్ష్యంతో ఇంటి పన్నులు భారీగా పెరిగాయని, ఇంటికో రేటు చొప్పున డబ్బులు పెంచుతూ వివక్షత చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికి సమానంగా ఇంటి పన్నులు వేయాలని కోరారు. మున్సిపాలిటి పరిధిలో ఇంటి పన్నులు తగ్గించని యెడల భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల నాగేశ్వర్‌రావు, ఉల్లి రంగయ్య, గరిపెల్లి కాంతారావు, భద్రయ్య, శ్రీనివాస్, వెంకన్న, లింగయ్య, సురేష్, వివిధ వర్తక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విదేశి విద్యకు నిధుల మంజూరీ హర్షనీయం



**తొర్రూరు,మార్చి 22,ప్రభాతవార్త**

బ్రాహ్మణ విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యా నిధులు మంజూరు చేయడం హర్షనీయమని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యకు నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.నిధుల మంజూరీకై రాష్ట్ర ్రభుత్వ పెద్దలతో చర్చలు జరిపి మంజూరీకి కృషిచేసిన వింజమూరి సుధాకర్ ను బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు.అనంతరం సుధాకర్ మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే ప్రతిభావంతులైన బ్రాహ్మణ విద్యార్థుల కోసం 2025,26 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందని,2024,25లో రూ.50 కోట్లు కేటాయించాగా రూ.40 కోట్లు మంజూరు చేసిందని తెలపారు.ఈ పథకం ద్వారా బ్రాహ్మణ విద్యార్థులు గరిష్టంగా రూ.20 లక్షల వరకు బోధన రుసుము (ట్యూషన్ ఫీజు) పొందుతున్నారని తెలపారు.సేద బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని,ఆరోగ్య కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు. దేవాదాయ, ధర్మాదాయ భూములను పరిరక్షిం చాలని కోరారు.విదేశీ విద్యా నిధులు మంజూరీకి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్,బిఆర్ సుశీల్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు ఓలేటి లక్ష్మణా చార్యులు, నాయకులు అలహరి శ్యాంసుందర్, గోవర్ధనం రాము,ఓలేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్ధిక సహాయం

**నెల్లికుదురు,మార్చి 22, ప్రభాతవార్త**



మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన చడుపాక రామక్క ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని శనివారం కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి పరామర్శించి,ప్రగాఢ సానుభూతి రూ.15వేలు ఆర్ధిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కొరివిశెట్టి వెంకన్న,సుంకర శ్రీను,వడ్డెరబోయిన బాబురావు,చీకటి జగదీష్,రావుల సతీష్,కనుకం వెంకన్న,కొయ్యేడి దుర్గయ్య తదతరులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్లో స్టడి మెటీరియల్ పంపిణీ

**నెల్లికుదురు,మార్చి 22, ప్రబాతవార్త**

మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ విద్యార్దులకు మిషన్ విద్య సేవలో బాగంగా ఎన్ఎస్ఎచ్‌పి పౌండేషన్ సభ్యులు సీనియర్ ఇంజనీర్లలైన నరేష్,జయకృష్ణలు పాలిటెక్నిక్,జూనియర్ కాలేజిల ఎంట్రెన్సులకు ఉపయోగపడే స్టడి మెటీరియల్ పంపిణీ చేసినట్లు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో యుగేందర్,లక్ష్మన్ సింగ్,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో....:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్దులకు మిషన్ విద్య సేవలో బాగంగా ఎన్ఎస్ఎచ్‌పి పౌండేషన్ సభ్యులు సీనియర్ ఇంజనీర్లలైన నరేష్,జయకృష్ణలు పాలిటెక్నిక్, జూనియర్ కాలేజిల ఎంట్రెన్సులకు ఉపయోగపడే స్టడి మెటీరియల్ పంపిణీ చేసినట్లు ప్రిన్సిపాల్ జె రూపారాణి తెలిపారు. ఉపాద్యాయులు యాదగిరి, యాకయ్య, ప్రవీణ్‌కుమార్, సమ్మిరెడ్డి ,కిషన్, నారాయణ,సంపత్,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదవసంఘం హక్కులపోరాట సమితి గ్రామ కమిటీల ఎన్నిక

**తరిగొప్పుల మార్చి 22 పభాతవార్త :**

యాదవ సంఘం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు సుంకరి రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్ష, ఉపాధ్యక్షులని మండల కేంద్రంలో ఎన్నుకున్నారు.ఈ కమిటీల ఎన్నికకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు. మండల గ్రామ శాఖ అధ్యక్షుడి గా జల్తారు మహేందర్, ఉపాధ్యక్షుడి గా పోతర బోయిన ఎలేందర్ యాదవ్, మండల జనరల్ సెక్రెటరిగా మోడీకే కుమార్‌ని, అదేవిధంగా కాయితపల్లి గ్రామ అధ్యక్షుడిగా కాగిత శ్రావణ్ యాదవ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం హక్కుల పోరాటల కోసం కృషి చేస్తామన్నారు.తమ పై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీ, మండల కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు చెవుల పరశురాములు యాదవ్, నర్మేట మండల అధ్యక్షులు చెవుల రాజు యాదవ్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## దాశరథి గ్రామ వాసికి సన్మానం

**చిన్నగూడూరు,మార్చి22,ప్రభాతవార్త**




అంతర్జాతీయ శాంతి, సమైక్యతను ప్రొత్సహించే సంస్థ వరల్డ్ ఫీస్ ఫెస్టివల్ వివిధ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో శాంతి అవగాహన కల్పిస్తుంది. వరంగల్ జిల్లా కవుల ఆధ్వర్యంలో నిర్వహించిన కవులు ప్రపంచానికి ఏమవుతారు అనే కవితాంశంపై చిన్నగూడూరు గ్రామవాసి, జెడ్పిహెచ్ఎస్ వ్యాయామ ఉపాధ్యాయుడు జక్కి నాగేశ్వర్‌రావు పద్య కవిత ద్వారా పలువురు కవులచే ప్రశంసించబడ్డారు. ఈ సందర్భంగా వరంగల్ జోన్ సైబర్‌క్రైమ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్‌పాల్, ఆర్గనైజింగ్ కమిటీ ద్వారా ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన జక్కి నాగేశ్వర్‌రావును మహబూబాబాద్ జిల్లా పీటి అసోసియేసన్, జెడ్పిహెచ్ఎస్ చిన్నగూడూరు పాఠశాల బృందం, గ్రామస్థులు అభినందించారు.

## ఉగ్గంపల్లి పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

**చిన్నగూడూరు,మార్చి22,ప్రభాతవార్త**



మండలంలోని ఉగ్గంపల్లి పిహెచ్‌సిని ఎంసిహెచ్ ప్రొగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో జరుగుతున్న డెలివరిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏఎన్‌సి రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలను పెంచాలన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, అబార్షన్‌లు జరుగకుండా చూడాలన్నారు. ఈ తనిఖీల్లో డాక్టర్ ప్రవీణ్, హెచ్.ఈ రాజు, సిహెచ్‌వో వలిఉద్దిన్, హెచ్.వి రాధకుమారి, స్టాఫ్ నర్సు మాధవిలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**ఇనుగుర్తి,మార్చి 22, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన మండల మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకన్న (50) శనివారం గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న గాయిత్రిగ్రూఫ్ ఆప్ కంపెణి చైర్మెన్ వద్దిరాజు కిషన్,మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ మృతుని పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు.ఈ కార్యక్రమంలో వారివెంట ఇనుగుర్తి,అయ్యగారిపల్లి గ్రామాల మున్నూరుకాపు సంఘం సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజా స్వామీకం

**బచ్చన్నపేట, మార్చి 22 పభాతవార్త :**




అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి నుండి ఎలాంటి కార్యక్రమం పిలుపులేకున్నా జనగామ జిల్లా కేంద్రంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాయకులను అర్ధరాత్రి ఇళ్లల్లో చొరబడి అరెస్టు చేయడం అప్రజస్వామికం అని, ఈ అరెస్టును ఏఐఎస్ఎఫ్ జనగాం జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కన్వీనర్ ఎండి.యూనుస్ అన్నారు. ఎలాంటి పిలుపు కార్యక్రమాలు లేనప్పుడు సమాచారలోపంతో అక్రమ అరెస్టులు చేయడం చాలా దుర్మార్గం అని, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 16నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి ప్రైవేట్ ,కార్పొరేట్ శక్తులను పెంచి పోషించి ఇదేవిధంగా అరెస్టులపర్వం కొనసాగిస్తే గత ప్రభుత్వానికి ఏ గతిపట్టిందో భవిష్యత్తులో మీకు అదే గతి పడుతుందని విద్యారంగ సమస్యల పరిష్కరించి విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని. అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వాగును వదిలి బయటకొస్తున్న మొసళ్లు!

## రైతులకు, వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

## ఏకంగా రోడ్డుపైకే చేరిన మొసలి

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని కాకతీయుల కాలం నాటి పాకాల చెరువులో ఉండాల్సిన మొసళ్లు ఇటీవలి కొన్ని సంవత్సరాలుగా ఈ చెరువుకు అనుబంధంగా ప్రవహించే పాకాల వాగులో దర్శనమిస్తున్నాయి. ఖానాపురం మండలం నుండి గూడూరు మండలం వరకు వాగు పరీవాహక ప్రాంతంలో ఈ మొసళ్లు కనిపిస్తున్నాయి. ప్రధానంగా గూడూరు మండలంలోని అటు రామలుతండా శివారు ప్రాంతం నుండి ఇటు తీగలవేణి సమీపంలోని లక్ష్మీపురం వరకు గడచిన నాలుగైదేళ్లలో అనేకసార్లు అనేక చోట్ల పాకాల వాగు ఒడ్డున రైతులు ఈ మొసళ్లను గుర్తించారు. అలా వాగు నుండి బయటకొచ్చి కనిపించిన మొసళ్లను ఇప్పటి వరకు రెండు సార్లు బంధించి తిరిగి పాకాల సరస్సులో వదిలారు. వర్షాకాలంలో పాకాల చెరువు మత్తడి పోయడం, పాకాల వాగు కూడా ఉధృతంగా ప్రవహించడం వంటి సందర్భాల్లో చెరువు నుండి బయటకొస్తున్న మొసళ్లు వాగులో కొట్టుకురావడం ఇటీవల సాధారణంగా మారిందంటున్నారు. వాగు ఉధృతి తీవ్రంగా ఉన్నన్ని రోజులు కనబడని మొసళ్లు వాగు కొంత తగ్గిన తర్వాత అవి ఒడ్డుకు చేరుతున్నాయి. గూడూరు శివారులో, ఏపూరు, బొల్లెపెల్లి, నాయకపల్లి ప్రాంతాల్లో గతంలో మొసళ్లు దర్శనమివ్వగా ఇటీవలే మూడు మాసాల క్రితం (జనవరి 23) కొల్లాపురం శివారులో పాకాలవాగు ఒడ్డున ఉన్న గంగమ్మ గుడి ప్రాంగణంలో మొసలి ప్రత్యక్షమైంది. మొసలిని గమనించిన గ్రామస్తులు అటవీఅధికారుల సహకారంతో దానిని బంధించి పాకాల సరస్సుకు తరలించారు. మళ్లీ సరిగ్గా మూడు మాసాల తర్వాత ఈనెల 21న రాత్రి మండలంలోని నాయకపల్లి నుండి లక్ష్మీపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారపై తీగలవేణి క్రాస్‌రోడ్డు సమీపంలో మొసలి కనిపించింది. చీకట్లో రోడ్డుపై ఉన్న మొసలిని అటుగా కారులో వెళుతున్న వారు గమనించారు. మొసలిపై కారు లైట్ల వెలుతురు పడడంతో అది మెల్లగా కిందికి దిగిపోయి పక్కనే ఉన్న పాకాలవాగు వైపు వెళ్లిందదంటున్నారు. వాగు పొడవునా మొసళ్లు ఎక్కడ ప్రత్యక్షమవుతాయో తెలియని పరిస్థిలో వాగు వెంట తమ పొలాలు సాగు చేసుకునే రైతులు, వాగు సమీపంలో ఉండే రహదారులపై వెళ్లేవారు ఆందోళన చెందుతున్నారు. రాత్రిపగలనక మోటార్ల వద్దకు వెళ్లే రైతులు ఒకవేళ అవసరమొచ్చి వాగులోకి దిగాల్సి వస్తే వారిని మొసలి భయం వెంటాడక తప్పదంటున్నారు. వాగులో ఉండే మొసళ్లు పగటి వేళల్లో ఒడ్డుకు చేరి పరుపు బండల మీద, పొలం మడికట్లలో కనిపిస్తున్నట్లు రైతులు చెపుతున్నారు. రైతులే కాకుండా వాగులో చేపలు పట్టే మత్స్యకారులు, సరదాగా చేపలు వేటాడేవారు తప్పనిసరిగా వాగులోకి దిగుతున్నారు. అలాంటి వారికి మొసలితో ప్రమాదం పొంచి ఉండగా కొంతమంది అక్రమంగా విద్యుత్ తీగలు పెట్టి కూడా చేపలు పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్న క్రమంలో దాని ద్వారా మొసళ్లకు కూడా ప్రమాదం పొంచి ఉంటుందంటున్నారు. ఇక ఇప్పుడు మొసళ్లు ఏకంగా వాగు వెంట ఉన్న ప్రధాన రహదారులపై ప్రత్యక్షమవడం వాహనదారులకు, పాదచారులకు భయాందోళనలను రేకెత్తిస్తోంది. నిత్యం ఏదోరకంగా ప్రజావసరాలకు ఉపయోగపడే పాకాల వాగులో మొసళ్ల ఉనికిని పూర్తిస్థాయిలో గమనించేందుకు అటవీశాఖ వారు చర్యలు తీసుకోవాలని, కొల్లాపురంలో, లక్ష్మీపురం వద్ద కినిపించినవి కాకుండా వాగులో ఇంకా ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే మిగిలిన వాటిని కూడా బంధించి చెరువులో వదలిపెట్టాలని, పాకాల చెరువు మత్తడి పోసినా ఆ వరదలో మొసళ్లు కొట్టుకురాకుండా చూసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని పాకాలవాగు పరీవాహక ప్రాంత రైతులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు కూడా కోరుతున్నారు.





# ముస్తాబైన మదనాపురం ఆలయం

## వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

## 24న స్వామివారి కళ్యాణం

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

మండలంలోని మదనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన పద్మాతి గోదా సమేత ఆనంద వేంకటేశ్వరస్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. చలువ పందిళ్లు వేసి ఆలయాన్ని సర్వాంగసుందరంగా అలంకరించారు. ఈ క్రమంలో శనివారం నుండి బ్రహ్మోత్సవాల వేడుకలకు అంకురార్పణ జరగగా ఈనెల 25 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. మదనాపురం గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్‌స్వామి శిష్యుడు లింగాల సుధీర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గత సంవత్సరం ఈ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఆలయ ప్రారంభం, దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట సందర్భంగా స్వయంగా చినజీయర్‌స్వామి చేతుల మీదుగా ఆలయ సంప్రోక్షణ కూడా నిర్వహించారు. ఆ తర్వాత యేడాది కాలంగా ఆనంద వేంకటేశ్వరస్వామి ఈ ప్రాంత భక్తుల పూజలు అందుకుంటున్నాడు. కాగా ఆలయంలో విగ్రహ ప్రతిష్ట జరిగి సంవత్సర కాలం పూర్తి కావడంతో ఈ సంవత్సరం పాల్గుణ బహుళ అష్టమి నుండి అనగా శనివారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. తొలిరోజు శనివారం ఆలయంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనంతో ఉత్సవాలకు అంకురార్పణ చేసారు. ఈనెల 23న యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, మూర్తికుంభస్థాపన, ద్వారతోరణ పూజ, హోమ బలిహరణం, భేరీపూజ, వేదపారాయణం, దేవతాహ్వానం వంటి క్రతువులు నిర్వహించనున్నారు. కాగా ఈనెల 24న నిత్యపూజా కార్యక్రమాల నిర్వహణ తర్వాత శ్రీపద్మావతి, గోదాదేవి సమేత ఆనంద వేంకటేశ్వరస్వామివారి కళ్యాణోత్సవ వేడుక కన్నుల పండుగగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు నిర్వాహకులు సుధీర్‌రెడ్డి, రాధిక దంపతులు తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఈనెల 25న చివరి కార్యక్రమంగా నిత్యహోమం, మహాపూర్ణాహుతి, చక్రవరి, స్నపనం, శ్రీపుష్పయాగ వేడుకలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. భక్తులు పెద్దెత్తున పాల్గొని వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.



# గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

అన్నిశాఖల ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగానే పంచాయతి కార్మికులకు కూడా ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా గ్రీన్‌ఛానల్ విధానం ద్వారా ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయతి అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు ఎండి మొయినొద్దీన్ విజ్ఞప్తి చేసారు. ఈ సంవత్సరం జనవరి మాసం నుండే పంచాయతి కార్మికులకు గ్రాన్‌ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మూడు మాసాలు కావస్తున్నా దానిని అమలు చేయడం లేదని, ఈ సమస్య పరిష్కారం కొరకు యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 25న తలపెట్టిన ఛలోహైదరాబాద్ కార్యక్రమాన్ని పంచాయతి కార్మికులు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈమేరకు మండలంలోని పంచాయతి కార్మికులకు ఆరోజు హైదరాబాద్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ శనివారం గూడూరు ఎంపిడిఓ వీరస్వామికి వినతిపత్రం అందజేసారు. జిల్లాలోని మిగతా మండలాల్లో కూడా ఈనెల 24న సోమవారం రోజు ఎంపిడిఓలకు వినతిపత్రాలు అందజేయాలని మొయినొద్దీన్ కోరారు. కాగా జిల్లా పంచాయతి అధికారికి కూడా వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి వెంకటయ్య, బాలకృష్ణ, ఒంగూరు సంతోష్ పాల్గొన్నారు.






# ఎరువుల దుకాణ లను తనిఖీ చేసిన జిల్లా అధికారి

*గంగారం మార్చి 22ప్రభాతవా*

గ్తంగారం మండలంలోని పలు ఎరువుల దుకాణ లను శనివారం జిల్లా వ్యవసాయ అధికారిని విజయ నిర్మల , ఆకస్మిక తనిఖీ చేశారు,తనిఖీలో



భాగంగా దుకాణాలలో స్టాక్ రిజిస్టర్స్,ఎరువులు బస్తాలు ,పురుగు మందులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల దుకాణాలలో సరైన స్టాక్ లేకున్నా,రైతులకు అధికా ధరలకు అమ్మిన,కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు అనంతరం,కోమాట్లాగూడెం పరిధిలోని మొక్క ౹జొన్న పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల అధికారి,రాంబాబు,క్లస్టర్ అధికారులు, ధరనిష్, కిషోర్,ఎరువు దుకాణ యజమానులు,బిందు,శ్రీను కృష్ణ,పాల్గొన్నారు

# మంత్రి ఆదేశాలతో మొదలైన లిఫ్ట్ ఇరిగేషన్ సర్వే

## రెండు మండలాల కు నెరవేరనున్న రైతుల రెండో పంట కల

*కొత్తగూడ మర్చి 22 ప్రభాత వార్త*

మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టితో కొత్తగూడ, గంగారం మండలాల రైతుల కు కష్టాలు తీర్చేందుకు శుక్రవారం ఇరిగేషన్ అధికారులు సర్వే ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఈఈ కోటెం నారాయణ, డిఈ చెంచు బాబు మాట్లాడుతూ పాకాల చెరువు నుంచి మైలారం తండా గ్రామం కొత్తగూడ వరకు పైప్ లైన్ కోసం సర్వే చేయడం జరిగిందన్నారు. కొత్తగూడ గంగారం మండలంలోని రైతుల పరిస్థితి వాన వస్తే పంట పండడం ఎండ కొడితే ఎండిపోవడం అకాల వర్షాలు అనావృష్టి బాధలు ఒకే పంటతో నాన్న కష్టాలు పడుతున్న కొత్తగూడ గంగారం మండలాల రైతుల కష్టాలను దగ్గరగా చూసిన రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేక దూర దృష్టితో దేవదుల ప్రాజెక్టు నుంచి పాకాలకు, పాకాల చెరువు నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొత్తగూడ, గంగారం మండలాలకు సాగునీరు అందించేందుకు చేసిన కృషికి నేడు ముందడుగు పడడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈలు విక్రమ్. విజయ, శ్రావణి ,సౌమ్య , వర్క్ ఇన్స్పెక్టర్ మాలోత్ బాలాజీ హరికుమార్ ,లస్కర్ సాంబయ్య ,మనోజ్ రైతులు మల్లెల బాబు , సిద్ధబోయిన భద్రయ్య , బోడ ఈర్య, కంగాల నాగేశ్వర్ రావు ,డీలర్ లక్షీ ౹నారాయణ ,అరేం స్వామి ,రైతులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎంపిడిఓ

*గూడూరు, మార్చి 23, ప్రభాతవార్త*

గూడూరు గ్రామపంచాయతి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల పరిషత్ అధికారి వీరస్వామి శనివారం ప్రారంభించారు. చలివేంద్రం రిబ్బన్ కట్ చేసి పలువురికి ఆయన మంచినీళ్లు అందజేసారు. వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న క్రమంలో ప్రయాణీకులు, బస్టాండ్ ప్రాంత చిరు వ్యాపారులు, వివిధ పనులకై గూడూరు సెంటర్‌కు వచ్చే వారి సౌకర్యం ధృష్ట్యా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి బండి అశోక్, సిబ్బంది అయిలయ్య, వెంకటస్వామి, బి.వెంకన్న, ఎన్.వెంకన్న, కాసిం, రాజు, సాంబయ్య, చిరు వ్యాపారులు పొడిశెట్టి సురేష్, బొల్లికింద శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.



# అంచనా ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలి

### జయశంకర్ భూపాలపల్లి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



సరస్వతి పుష్కరాలకు అంచనా ప్రతిపాదనలు చేపట్టనున్న తాత్కాలిక ఏర్పాట్లకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, దేవాదాయ, పర్యాటక ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. గతంలో శాశ్వత పనులకు అంచనాలు అందచేసారని, కానీ కొన్ని తాత్కాలిక పనులు చేపట్టాల్సి ఉన్నందున ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పుష్కరాలలో చేసిన ఏర్పాట్లు సమాచారం భక్తులకు ఉపయోగపడేలా మొబైల్ యాప్ తయారు చేయు అంశాలను పరిశీలించారు. మొబైల్ యాప్ లో సమగ్ర సమాచారం ఉండాలని సూచించారు. టెంట్ సిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రధాన కూడళ్లలో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్ డబ్ల్యుఎస్ అధికారు సూచించారు. స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించేందుకు జోన్లుగా వారిగా విభజించి, ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని డిపిఒకు సూచించారు. ప్రవేశ మార్గాలు, రోడ్ల మరమ్మతులు, మెరుగుదల పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అవసరమైన మేరకు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటుతో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, మార్పు పనులను చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలు మరింతగా పెంచాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు సిబ్బందిని ఏర్పాటుతో పాటు పనుల్లో వేగం పెంచాలని స్పష్టం చేశారు. గోదావరిలో చలువ పందిళ్లు వేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలాలు వద్ద మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రచారానికి తయారు గోడ పత్రికల్లో భక్తులు పుష్కర సమాచారం తెలుసుకోవడానికి అనువుగా క్యూ ఆర్ కోడ్ ముద్రించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, ఇరిగేషన్, పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ప్రణాళిక, ఆర్టీసీ, పర్యాటక, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామటౌన్, మార్చి 22 ప్రభాతవార్త :



జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలకుపకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈసందర్భంగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా జనగామ పట్టణంలోని సెయింట్ మేరీస్ స్కూల్, ధర్మకంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలని శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసి విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్‌కు ఆస్కారం ఉండకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు రవి కుమార్ సహాయ సంచాలకులు ప్రభుత్వ పరీక్షల విభాగం, చీఫ్ సూపరింటెండెంట్లు శోభన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# భరోసా కేంద్రం

## బాధితులకు అండగా ఉండాలి

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్ బ్యూరో,మార్చి22,ప్రభాతవార్త:



భరోసా కేంద్రం సిబ్బంది ఎప్పటికప్పుడు బాధితులకు అండగా ఉంటూ వారిపట్ల సానుభూతితో వ్యవహరించాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం స్థానిక భరోసా సెంటర్‌ను సందర్శించి వారి సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. 2022-24వరకు భరోసా కేంద్రం ద్వారా 56మంది బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20,75,000/- బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. మొదటి దశలో 50మంది బాధితులకు రూ.12,50,000/-, ఛార్జీషీట్ దశలో 23మంది బాధితులకు రూ.5,75,000/-, తీర్పు దశలో 5గురికి రూ.2,50,000/- చెల్లించినట్లు తెలిపారు. బాధితులకు మానసిక, లీగల్ కౌన్సిలింగ్‌ను మరింత బలోపేతం చేసి వారికి తగిన సహాయం అందించాలన్నారు. మహిళలు, చిన్నారులు వేదింపుల నుండి రక్షణ పొందేలా పోలీస్, భరోసా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాధితులకు సత్వరంగా డబ్బులు అందడంలో కృషిచేసిన డిఎస్పి తిరుపతిరావు, రూరల్ సిఐ సర్వయ్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భరోసా టీం జ్యోష్ణ, జయశ్రీ, పార్వతి, రేణుక, మౌనిక, ఎస్.బి సిఐ చంద్రమౌళి, రూరల్ సిఐ సర్వయ్య, రూరల్ ఎస్సై దీపిక, షీ టీం ఎస్సై సునంద, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, మార్చి 22, ప్రభాతవార్త

చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తే ప్రాణాంతక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని హెచ్ఈవో సాంబయ్య అన్నారు. మండలంలోని మహ్మదాపురం ఉపకేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉపకేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు వంద శాతం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. పుట్టిన గంటకు శిశువుకు ముర్రిపాలు తగ్గిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సరిత, రజిత, ఆశా కార్యకర్తలు రాజ్యలక్ష్మి, సునిత తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రబీ సీజన్ 2024-25కి సంబందించి ధాన్యం కొనుగోలు పైన శనివారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2024-25 సంవత్సరంకు సంబంధించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. రైతులు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. గతంలో ఎలాంటి ఇబ్బందులు రాలేదని ఈసారి కూడా అలాగే సాఫీగా ధాన్యం కొనుగోలు జరగాలన్నారు. జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొత్తం 3,75,453 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా, అందులో 2,35,954 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో 62013 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, దొడ్డ రకం 1,73,941 మెట్రిక్ టన్నులు సేకరించాలని అంచనా వేశామన్నారు దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 300కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 119 కేంద్రాలు, దొడ్డు ధాన్యం సేకరణకు 181 కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో 134కేంద్రాలు, ఐకెపి 164, డీసీఎంఎస్ ద్వారా 2, మొత్తం 300కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నావ న్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం ఏగ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతికొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంటవిక్రయ విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం కేంద్రాలకు వచ్చినప్పటి నుండి కొనుగోలు ప్రక్రియ అయిపోయి మిల్లులకి పోయేంత వరకు ప్రతి కొనుగోలు నిర్వాహకులు ట్రాకింగ్ సిస్టం ను మెయింటైన్ చేయాలన్నారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకే దగ్గర కాకుండా కాస్త దూరంలో పెట్టుకొని ధాన్యం కలవకుండా చూడాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బంది పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతుధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే టాబ్ ఎంట్రీలు జరపాలని, తద్వారా వారికి త్వరితగతిన చెల్లింపులు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటవెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదవెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఆర్డీఓ గోపిరామ్, డిఆర్డీఓ వసంత, డి ఎమ్.సివిల్ సప్లై హాతీరామ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, కో ఆపరేటివ్ అధికారి రాజేందర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నరేందర్ జిల్లా లోని రైస్ మిల్లర్లు, డి.పి.ఎమ్, రవాణా శాఖ అధికారి, మార్క్‌ఫెడ్ డీ, ఏ ఈ ఓ, గన్ని గోదాం ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# సంకీర్ణ రాజకీయాలతో విజయవంతమైన సమాజం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 22 ప్రభాతవార్త :

"సంకీర్ణ రాజకీయాల తో విజయవంతమైన సమాజం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ ఎస్. వెంకటయ్య అధ్యక్షతన, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజకీయాలు నిస్వార్థపురితంగా ఉండాలన్నారు. భారతదేశం వంటి వైవిధ్యభరితమైన దేశంలో సంకీర్ణ రాజకీయాలు చాల అవసరం అన్నారు. పొలిటికల్ సైన్సు విద్యార్థులు ప్రస్తుత రాజకీయ వ్యవస్థకు దశా, దిశ నిర్దేశనం చేయాలన్నారు. ప్రధాన వక్తగా విచేసిన ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలోపేతం, సంపద వికేంద్రీకరణ, సంకీర్ణ రాజకీయలతో సాధ్యం అన్నారు.



జాతిపిత మహాత్మాగాంధీ అనట్టు ఎ సంస్కరణ అయిన పేదవాడి ని దృష్టి లో ఉంచుకోవాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ టీం వర్క్‌తో ఏదైనా సాధ్యం చేయవచ్చు అని రెండురోజుల జాతీయ సదస్సు తెలియచేసింది అన్నారు. ఈ కార్యక్రమం లో యు.జి.సి. సమన్వయ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జు నరెడ్డితో పాటు పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు జి.కృష్ణయ్య, విభాగ అధ్యాపకులు, విశ్రాంత ఆచార్యులు ఆచార్య రఘురామరెడ్డి, ఆచార్య జి.వీరన్న, ఆచార్య హరిప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9సెషన్‌లలో సమర్పణ చేసిన పరిశోధన పత్రాలను పుస్తక రూపంలో తీసుకోని రాగా, వాటిని అతిథులు ఆవిష్కరించారు.

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

### -కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 22 ప్రభాతవార్త :




యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. యూనివర్సిటీ జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో, కామర్స్ కాలేజీ సెమినార్ హాల్‌లో క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ అధ్యక్షతన జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ భవిష్యత్తును నిర్మించేందుకు యువత అతి ముఖ్యమైన పాత్ర పోషించాలనీ, వికసిత భారత్ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు యువత ముందుకు రావాలనీ, ఈ యూత్ పార్లమెంట్ వేదిక యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, జాతీయ అభివృద్ధి, విధాన నిర్మాణం, సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించేందుకు అద్భుతమైన అవకాశం కల్పిస్తుందని అన్నారు. సభాధ్యక్షులు కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ మాట్లాడుతూ యూత్ పార్లమెంట్ కార్యక్రమాలు యువతలో సమస్య పరిష్కార నైపుణ్యాలను, సమాజంపై అవగాహనను, నాయకత్వ గుణాలను పెంపొందించేందుకు ఉపయోగపడతాయని అని అన్నారు. విశ్వవిద్యాలయ జాతియా సేవా పథకం సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ నాయకత్వం అనేది ఒక ఆలోచన, ఒక బాధ్యత, ఒక కర్తవ్యం అని, విద్యార్థుల్లో ప్రతివారు నాయకులే దేశాన్ని ముందుకు తీసుకెళ్లే మార్గదర్శకులే అని అన్నారు. దేశం మొత్తంలో వేయి కాలేజీలు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాయనీ, కాకతీయ యూనివర్సిటీ పరిధిలో మూడు జిల్లాలు మాత్రమే ఈ యూత్ పార్లమెంట్ నిర్వహించడానికి ఎన్నికయ్యాయనీ, దాంట్లో భాగంగా వరంగల్, ములుగు, హన్మకొండ జిల్లాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలోకాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. మమత, నెహ్రూయువకేంద్ర డిప్యూటీ డైరెక్టర్ సీ.ఎచ్. అన్వేష్, జిల్లా ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డా రాధిక తిప్పాని తో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాతముగ్దుంపురం బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త



మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలోని వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ బస్టాండ్ ఆవరణంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవికాలం కావడంతో నర్సంపేట- నెక్కొండ ప్రధాన రహదారిపై రాకపోకలు సాగించే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి శంషోద్దిన్ మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, ప్రయాణికులు దీనిని సద్వినియోగ పరుచుకోవాలని, త్రాగునీటి వృదా చేయవద్దని శంషోద్దిన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ననుమాస కర్ణాకర్, గ్రామస్తులు ననుమాస వీరస్వామి, మేకల సదానందం, అలువాల శ్రీనివాస్, శంకేసి రంజిత్, కల్వచర్ల సాంబయ్య, సుంకరి రాజు, మేకల రాజు, నాంపల్లి ఐలుమల్లు పాల్గొన్నారు.

## కార్మిక నాయకుల ముందస్తు అరెస్టు

చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త

పలువురు కార్మిక నాయకులను పోలీసులు శనివారం తెల్లవారు జామున ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వాలు కనీస వేతనాలకు సంబందించిన జీవో 5ను జారీచేసి గెజిట్ చేయకుండా నిలిపివేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అట్టి నేటిఫికేషన్‌ను గెజిట్ రూపంలో ముద్రించాలని కోరుతూ సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు ఇందిరాపార్కు వద్ద ధర్నాకు నిలపునిచ్చారు. ఈ మేరకు ధర్నాకు వెళ్లకుండా పలువురు కార్మిక నాయకులను పోలీసులు ముందస్తుగానే అదుపులోకి తీసుకొని పోలీస్టేషన్‌కు తరలించారు. టియుటిఐ జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు, డివిజన్ నాయకులు చిలువేరు రంజిత్‌లు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఇలా భయబ్రాంతులకు గురిచేసిన ఉద్యమాలను ఆపలేరన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా తాము కార్మికులు, కర్షకుల కోసమే పనిచేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమానికి కట్టుబడి జీవోలకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి అమలు చేయాలన్నారు.



## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నెక్కొండ, మార్చి 22, ప్రభాతవార్త



మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మెట్టు నరసింహారెడ్డి, చల్ల పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల హరిపాల్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, దూదిమెట్ల రాజు, ఉసిల్లపాటి రాజు, మహ్మద్, బిక్కిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్తిపాక హెల్లిపంగ్ హ్యాండ్స్‌గ్రూప్ ద్వారా మాజీ సర్పంచ్‌కి ఆర్థిక సహాయం

నెక్కొండ, మార్చి 22, ప్రభాతవార్త



పత్తిపాక గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా పత్తిపాక మాజీ సర్పంచ్ ఈదునూరి సమ్మయ్య ఆరోగ్య పరిస్థితి బాలేనందున అట్టి విషయాన్ని పత్తిపాక మాజీ సర్పంచ్ అడ్వకేట్ లావుడ్య సరిత- తిరుమల్ గ్రూప్ ద్వారా తెలిపినందున గ్రామంలో ఉన్నటువంటి విద్యావంతులు, మేదావులు మేము సైతం విరాళాలు అందిస్తామని సంరక్ష హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మయ్యకు ఉదయం హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ ద్వారా వచ్చిన రూ.17 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అడ్వకేట్ లావుడ్య తిరుమల్ గ్రూప్ ద్వారా విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## జియాలజీలో సందీప్ కుమార్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 22 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ జియాలజీ విభాగ పరిశోధకుడు కే.సందీప్ కుమార్‌కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ డాక్టరేట్‌ను ప్రకటించారు. డాక్టర్ సందీప్ కుమార్ పెట్రోలాజికల్ అండ్ జియో కెమికల్ స్టడీ ఆఫ్ కింబర్లైట్ మాగ్మాటిజం ఇన్ ద ఈస్టర్ ధార్వార్ క్రేటాన్ ఆఫ్ పెనిన్సులార్ ఇండియా విత్ స్పెషల్ రెఫరెన్స్ టు రాయచూర్ కింబర్లైట్ ఫీల్డ్ స్ప్రెడ్ ఎ క్రాస్ కర్ణాటక అండ్ తెలంగాణ స్టేట్స్ అనే పరిశోధన గంధాన్ని ఆచార్య మల్లికార్జునరెడ్డి పర్యవేక్షణలో పూర్తి చేశారు. డాక్టర్ కే.సందీప్ కుమార్ ను పలువురు అధ్యాపకులు, స్కాలర్లు విద్యార్థులు అభినందించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 22 ప్రభాతవార్త :

ఫిజిక్స్ డిపార్టుమెంటులో శనివారం అకుట్ ప్రెసిడెంట్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి అధ్యక్షతన అకుట్ ఎగ్జిక్యూటివ్ బాడీ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ టీచింగ్ ఫ్యాకల్టీ రిటర్మెంట్ వయసును 60 నుంచి 65 సంవత్సరాలకు పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విద్యాశాఖ సెక్రటరీ, స్టేట్ కౌన్సిల్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం అదనపు గ్రాంట్‌ను పెంచినందుకు కూడా ముఖ్యమంత్రికి, ఫైనాన్స్ మినిస్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రెగ్యులర్ ఫ్యాకల్టీ ప్రస్తుతం వాడుకుంటున్న 8 క్యాజువల్ లీవ్స్‌ని 20 క్యాజువల్ లీవ్స్ గా పెంచినందుకు వైస్ ఛాన్సర్, రిజిస్టార్‌కి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కి సహకరిస్తూ ఫ్యాకల్టీ సమస్యలు ఏమైనా ఉంటే వాటిని చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని అకుట్ ఈ సమావేశంలో తీర్మానించడం జరిగిందని కార్యదర్శి డాక్టర్ ఎల్.పి. రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ టి. సవితా జ్యోత్స్న, కోశాధికారి డాక్టర్ రమేష్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ రాము పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతకు పనులు ప్రారంభం

పర్వతగిరి, మార్చి 22, ప్రభాతవార్త



పర్వతగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో వర్షపు నీటిని భూమిలో ఇంకడానికి రూట్‌టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌కు ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్ శనివారం ముగ్గుపోసే కార్యక్రమాన్ని చేపట్టి పనులను ప్రారంభించారు. తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపివో పాక శ్రీనివాస్, అనిల్‌రావు, మండల కార్యాలయం సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న శ్రీ సీతారాముల వారి కళ్యాణ తలంబ్రాల బుకింగ్స్

*మార్చి 22, ప్రభాతవార్త బాలసముద్రం :*

తేదీ 6.4.2025 నాడు జరగబోవు భద్రాద్రి, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవమునకు ప్రత్యక్షంగా వెళ్లలేని భక్తుల కొరకు టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం వారు ఇంటి వద్దకే శ్రీ సీతారాముల కళ్యాణ



తలంబ్రాలను అందించుటకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా అధిక సంఖ్యలో భక్తులు తలంబ్రాల కొరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి బుకింగ్ చేసుకుంటున్నారు. ఇట్టి తలంబ్రాల కొరకు భక్తులు 151 రూపాయలు చెల్లించి కార్గో బుకింగ్ ఆఫీసులో కానీ, ఆన్లైన్ ద్వారా కూడా బుకింగ్ చేసుకోవచ్చు. శనివారం తలంబ్రాల బుకింగ్ కొరకు హనుమకొండ బస్టాండ్ నందు కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ రామయ్య, నరేందర్, శివకుమార్ మరియు బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఎపిపి కుమార్ అలాగే ఆర్టీసీ సిబ్బంది మరియు ప్రయాణికులు పాల్గొన్నారు. తలంబ్రాలు బుకింగ్ కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసిందిగా కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రామయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. 9154298759, 9154298763, 9154298764

## తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటుప్రారంభించిన తహసీల్దార్ గిరిబాబు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం చలివేంద్రం



ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ గిరిబాబు ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నీరు లేనిదే జీవం లేదని, భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే మండల ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజేందర్, కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## రామప్పలో విద్యార్థుల సందడి

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం విద్యార్థులు సందర్శించి సందడి చేశారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను విద్యార్థులకు అందించారు. అనంతరం టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ ద్వారా ఆలయ విశిష్టత, చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామప్ప చెరువు అందాలను తిలకించారు.



## అక్రమ అరెస్టుని ఖండిస్తున్నాం

### భారాస నాయకులు అంతటి రాము

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

అక్రమ అరెస్టులతో ప్రభుత్వంపై చేసే పోరాటాన్ని ఆపలేరని, ఇటువంటి అరెస్టులను ఖండిస్తున్నామని భారాస నాయకులు అంతటి రాము అన్నారు. శనివారం అసెంబ్లీ ముట్టడికి వెళ్ళే భారాస నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా భారాస నాయకులు అంతటి రాము మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీలు ప్రజలకు చేరే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని, నేడు అసెంబ్లీ ముట్టడికి వెళ్ళే భారాస




నాయకుల అక్రమ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నామని, 420 దొంగ హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, గడిచిన సంవత్సరంన్నర కాలంలోనే లక్ష కోట్ల అప్పు చేసి ఒక్క గ్యారంటీని కూడా పూర్తిగా అమలు చేయకపోవడం ప్రభుత్వ అసమర్థ పాలనకి నిదర్శనమని, ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేసిందని, అధికారం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని, తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనపై ప్రజల్లో నమ్మకం మరింత పెరిగిందని, రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని, ఇచ్చిన హామీల కన్న ఎక్కువ పథకాలను ప్రజలకు అందించిన ఏకైక ప్రభుత్వం భారాస ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిరంతరం భారాస రాష్ట్ర నాయకత్వం ఇచ్చే పిలుపునకు సిద్ధంగా ఉండి, ప్రతీ పోరాటంలో పాల్గొంటామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పర్చాలని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు భారాస నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అరెస్టు అయిన వారిలో భారాస మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, యూత్ నాయకులు శెట్టి రజినీకర్, గుర్రాల మహేష్, చిట్టిమల్ల ఓంప్రకాశ్ లు ఉన్నారు.

## దేవాలయ భూమి మాదే: రత్నగిరిగౌడ సంఘం

*భీమదేవరపల్లి మార్చి 22 ప్రభాతవార్త:*

రత్నగిరి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ భూమి మాదే అని గౌడ సంఘ సభ్యులు మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. శనివారం



రోజున ఎమ్మార్వో ప్రవీణ్ కు గౌడ సంఘ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం గత 2000 సంవత్సరంలో రత్నగిరి గౌడ కులస్తులు సర్వే నంబర్ 3 లోని 8 గుంటల భూమిని కొనుగోలు చేసి 2010లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని నిర్మించామని తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన రంపెన సదాశివం, ప్రవీణ్ ,నవీన్, రంపెన రవీందర్, రంపెనరాజేశ్వర్లు రత్నగిరి గ్రామ శివారులోనిసర్వే నంబరు 3లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం భూమి మొత్తం మాదే అని దేవాలయం చుట్టూ ముల్లకంచవేసి అడ్డుకున్నారని స్థానిక ఎమ్మార్వో స్థానిక ఎస్సై ఫిర్యాదు చేసి మాకు న్యాయం చేయాలని అధికారులనుకోరారు.

## కలెక్టరేట్ లో ఎర్త్ అవర్

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు ఎర్త్ అవర్ ను పాటించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాలు, ప్రభుత్వ ఆఫీసులు రాత్రి 08:30 నుండి 9:30 గంటల వరకు ఎర్త్ అవర్ ను పాటిస్తూ విద్యుత్తు లైట్లను, ఫ్యాన్లను నిలిపివేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలలో ఎర్త్ అవర్ ను ఒక గంట పాటు పాటించినట్లు అధికారులు పేర్కొన్నారు.



## కాకతీయ విశ్వ విద్యాలయం ఆంగ్ల విభాగం సీనియర్ ప్రొఫెసర్ (విశ్రాంత ) ఎస్. లక్ష్మణ్ మూర్తి గారు అస్తమయం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మార్చ్ 22 :*



కాకతీయ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగ విశ్రాంత సీనియర్ ప్రొఫెసర్ ఎస్ లక్ష్మణమూర్తి గారు శనివారం ఉదయం హైదరాబాదులో పరమపదించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో మూర్తి గారు, సీనియర్ ప్రొఫెసర్ గా, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా, డీన్ సోషల్ సైన్స్ గా 30 సంవత్సరాలు పైగా సేవలను అందించారు. మూర్తి గారు పిన్న వయసులో ప్రొఫెసర్ షిప్ అందుకున్నారు. ఇతను ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తి మరియు ఎంతో మంది రీసర్చ్ స్కాలర్స్ ఆయన వద్ద పరిశోధనలు చేశారు. ఇతను గొప్ప జ్ఞాన సాగరులు, సంస్కృత, ఆంగ్ల,ఆంధ్ర పండితులు. విశ్వవిద్యాలయం రెండవ గేటు ఎదురుగా ఉన్న శ్రీ అరబిందో ఆశ్రమం వ్యవస్థాపక సభ్యుడు. ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉపనిషత్తులు మొదలైన వాటిపై ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. వాటిలో కొన్ని ఆకాశవాణి వరంగల్ కేంద్రం ద్వారా ప్రసారం చేశారు. నిత్య పఠనం, సాహిత్యసేవ మరియు సాహిత్య పరిశోధన ప్రొఫెసర్ మూర్తి గారి వ్యాపకాలు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు మరియు ఒక కుమారుడు కలరు. కడచూపు కొరకు 4బివి6 వాసవి బృందావన్, మోతీనగర్ (హైదరాబాదు ) లో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ఉంచుతారు. ప్రొఫెసర్ మూర్తి గారి మహాప్రస్థానం ఉదయం 11 గంటలకి పంజాగుట్ట స్మశాన వాటికలో జరుపుతారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

*ప్రభాతవార్త సుబేదారి:*

వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ సూచనల మేరకు వరంగల్ జిల్లా మొదటి మరియు మూడవ అదనపు జూనియర్ న్యాయమూర్తులు నందికొండ రితిక, హారిక ఆటోనగర్ లో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో (యం.జి.యం. ఎదురుగా) భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో న్యాయమూర్తి హారిక మాట్లాడుతూ " కార్మికుల సంక్షేమానికి కార్మికుల లబ్ధి కొరకు ఈ చట్టం ప్రవేశపెట్టబడినది అని తెలిపారు. కార్మిక చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండని మరియు 60 సంవత్సరాలు దాటిన నిర్మాణ కార్మికులు పనులలో ఉండరాదని తెలిపారు. భవన, ఇతర నిర్మాణ కార్మికులు మరియు వేరే ఇతర కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డును పొంది ఉండాలని తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉన్నట్లయితేనే సదరు సంక్షేమ పథకాల లబ్ధి పొందుటకు అర్హులుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు వర్తించే వివాహ బహుమతి పథకం, ప్రసూతి లబ్ధి పథకం, ప్రాణాంతక ప్రమాదాల లబ్ధి పథకం, ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్థిక సహాయాన్ని అందించే పథకం, సాధారణ మరణ లబ్ధి పథకం మరియు జాతీయ పింఛను పథకం సంక్షేమ పథకం మొదలగు పథకాల గురించి కార్మికులకు వివరంగా తెలిపారు. లేబర్ కార్డు జాప్యత, లేదా సంక్షేమ పథకాల జాప్యత ఎదుర్కొంటున్నట్లయితే న్యాయ సేవాధికార సంస్థలకు తెలియజేసి, సత్వర న్యాయం పొందాల్సిందిగా సూచించారు.ఈ అవగాహన సదస్సులో వరంగల్ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జి.నారాయణస్వామి, ఎల్ అండ్ టి ప్రాజెక్ట్ మేనేజర్ సరవనన్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మికులకు లేబర్ కార్డులను న్యాయమూర్తుల చేతుల మీదుగా అందించడం జరిగింది



## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

*పరకాల మార్చి 22 (ప్రభాత వార్త)*

నడికూడ మండల నార్లాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శనిగరపు బచ్చన్ ఆద్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్



వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో కొనసాగిన ఏబిసిడి వర్గీకరణను దేశ అత్యున్నత స్థాయి సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణ తుది తీర్పు ఇచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ చట్టానికి ఏకగ్రీవంగా రూపొందించడం ఎస్సీ మాదిగ ఉపకులాల ప్రజలకు ఆనందంగా ఉందని అన్నారు. ఏబిసి చట్టం ద్వారా విద్యాపరంగా ఉద్యోగ పరంగా ఆర్థిక రాజకీయపరంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, ఎస్సీ సెల్ నడికూడ మండల అధ్యక్షులు శనిగరపు సాంబయ్య, నడికూడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబయ్య, మల్లేష్, మొండి, శ్రీధర్, శ్రీను, రాజయ్య, రమేష్ ,పోచయ్య, కాంతు సదానందం, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చే కాంగ్రెస్ ప్రభుత్వంమున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు జాఫర్ రిజ్వి

*పరకాల మార్చి 22 (ప్రభాత వార్త)*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి అందుకనుగుణంగా ఏప్రిల్ 1నుంచి సన్న బియ్యం సరఫరా ఉగాది నుంచి



అందజేస్తామని ప్రకటించడం పట్ల పరకాల మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు జాఫర్ రిజ్వి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అందజేస్తామని ప్రకటించడం హర్షణీయమని పేదల ఆకలి తీర్చేదిగా ఉందన్నారు . కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం అనేందుకు ఇదే నిదర్శనమన్నారు. ప్రభుత్వం అందించనున్న సన్నబియ్యంతో మూడు పూటలా కడుపు నిండా పేదలు భోజనం చేస్తారని పేర్కొన్నారు. గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ఏఎస్ఐ కుమారస్వామి.

*శాయంపేట,మార్చి 22, (ప్రభాతవార్త)*

శాయంపేట మండల కేంద్రంలో గాయపడిన వ్యక్తిని దగ్గరుండి ఆసుపత్రికి తరలించిన శాయంపేట ఏఎస్సై కుమారస్వామి.శాయంపేట గ్రామానికి చెందిన ఇసంపల్లి సంపత్ శనివారం స్పృహ తప్పి పడిపోయి తలపై బలమైన గాయం కాగా, పోలీసు విధి నిర్వహణలో భాగంగా వెళ్తూ గమనించిన ఏఎస్ఐ కుమారస్వామి, కింద పడిపోయి గాయాలతో ఉన్న సంపత్ ను పోలీస్ వాహన డ్రైవర్ చందు, స్థానికుల సహాయంతో దగ్గరుండి అంబులెన్స్ ను పిలిపించి చికిత్స కోసం పరకాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మానవత్వం చాటుకున్న ఏఎస్ఐ కుమారస్వామిని పలువురు అభినందించారు.



## పరీక్ష కేంద్రాల తనిఖీ చేసిన డిఇఓ వాసంతి.

*శాయంపేట, మార్చి 22, ప్రభాతవార్త*

శాయంపేట మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను



శనివారం డీఈవో వాసంతి తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, మాస్ కాపీలకు అవకాశం ఇవ్వద్దని, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## శ్రీ వేద పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం.

*శాయంపేట, మార్చి 22, (ప్రభాతవార్త)*

మండలంలోని పెద్దకొడపాక శ్రీ వేద పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా



మారి పాఠాలు బోధించారు.వారి బోధన తీరును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ పర్యవేక్షి ంచారు. డీఈవోగా అయాన్, డిప్యూటీ డీఈవోగా హర్షిని, ఎంఈఓ గా హరిణి, ప్రధానోపాధ్యాయుడిగా శివ, ఉపా ధ్యాయులుగా సాక్షి త్, కార్తీక్, హిమాశ్రీ, మేఘన, హార్థిక్ కుమార్, అవం తిక, వర్షిత్ తదితరులు వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు విజయ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాశాఖకు మంత్రిని నియమించాలి.

### బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ.

*శాయంపేట, మార్చి 18, (ప్రభాతవార్త)*



రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు.శాయంపేట మండలం మాందారిపేట గ్రామానికి చెందిన ఉద్యమకారుడు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివను శనివారం శాయంపేట పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డక ఏడాది కాలంలో 7 సార్లు అక్రమ అరెస్టులు చేశారని వెల్లడించారు. బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని యుద్ధానికి సిద్ధమవుతున్న తరుణంలో అక్రమ అరెస్టు సరికాదన్నారు. విద్యాశాఖకు మంత్రిని నియమించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతున్నాడని మండిపడ్డారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## ఉద్యమకారుల బస్సు యాత్రను జయప్రదం చేయండి

### ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్

*మార్చి 22, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఉద్యమకారుల న్యాయమైన హక్కుల సాధనకు ఈ నెల 24 న ఒరుగల్లుకు బస్సుయాత్ర కరీంనగర్ నుండి హనుమకొండ నగరంలోని అమరవీరుల స్తూపం వద్దకు రానుంది అని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ అన్నారు. ఈ నెల 24 న నిర్వహించనున్న బస్సు యాత్రలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్




అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నిర్వహిస్తున్న బస్సు యాత్రలో ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకాలంలో భాగంగా వందలాది మంది యువకులు అమరులయ్యారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల సాక్షి గా ఉద్యమకారులకు సముచిత ప్రాతినిధ్యం లభించకుండా రాజకీయ పార్టీలు కుతంత్రాలు నడిపిస్తూ హక్కులను హరించి వేస్తున్నాయన్నారు. సబ్బండ వర్గాల ప్రజలు తమ అభీష్టం మేరకు ఉవ్వెత్తున జరిపిన ఆట పాట మానవహారాలు వంట వార్పు రహదారులపై నిర్వహించి ప్రభుత్వ పాలనను స్తంభింపచేసి తెలంగాణ రాష్ట్ర సాధన జరుపుకున్న ప్రజల గొంతుకను నొక్కి వేస్తుంది. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రెండువందలయాభై గజాల స్థలం అమరులైన కుటుంబాలకు పెన్షన్ అదేవిదంగా హెల్త్ కార్డులు అందచేయాలి డిమాండ్ చేసారు. వీటి సాధనకోసం ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గ కన్వినర్ అనుముల రమేష్, వరంగల్ పార్లమెంటరీ కన్వినర్ వోడపల్లి శ్యామ్ కృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్మిక విభాగ అధ్యక్షుడు జమ్మాల నాగరాజు, ఒడపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు కాళోజి కళాక్షేత్రంలో ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*మార్చి 22, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఉమ్మడి వరంగల్ జిల్లా లీనీ। పూర్వ విద్యార్థుల సమ్మేళనం కాళోజి కళాక్షేత్రంలో నేడు జరగబోతోంది. ఈ యొక్క సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రజావాగ్గేయకారుడు గోరేటి వెంకన్న, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ వీరయ్య హాజరవుతున్నారు . ఈ సమ్మేళనంలో 1970 నుండి 2025 వరకు ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన 1000 మంది విద్యార్థి నాయకులు హాజరవుతున్నారు. ఈ సమ్మేళనం ఉదయం 11:30 కు ప్రారంభం కానుంది అని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఆర్టీసీ కార్మికుల ఆరోగ్య పరిరక్షణపై కరపత్రం విడుదల చేసిన రీజినల్ మేనేజర్ విజయభాను

*మార్చి 22, ప్రభాతవార్త బాలసముద్రం :*

వరంగల్ రీజియన్ లోని 9 డిపోల పరిధిలో పనిచేస్తున్న అందరు సిబ్బంది ముఖ్యంగా కండక్టర్ డ్రైవర్లు ఈ వేసవి కాలంలో వారి ఆరోగ్యాన్ని పరిరక్షి ంచుకుంటూ వారి విధులను క్రమం తప్పకుండా నిర్వహించడానికి వేసవికాలంలో ఆరోగ్య పరిరక్షణ కు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ డి. విజయభాను శనివారం కరపత్రాలను విడుదల చేశారు. శనివారం వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన అన్ని డిపోల డిపో మేనేజర్ల సమీక్ష సమావేశంలో ఈ ఖివేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలుఖి అనే కరపత్రాన్ని రీజినల్ మేనేజర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్, అకౌంట్ ఆఫీసర్ ఏ రవీందర్, పర్సనల్ ఆఫీసర్ పి అర్పిత, 9 డిపోల డిపో మేనేజర్లు, ట్రాఫిక్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.